RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948666969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 215 పేజీలు:08 బుధవారం21జనవరి2026



# నితిన్ నబీన్ నా బాస్

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కొత్త అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... నితిన్ నబీన్‌పై ప్రశంసల వర్షం కురిపించారు.నితిన్ నబిన్‌ను “మిలీనియల్“గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఆయన భారతదేశంలో ఎన్నో మార్పులను చూసిన తరానికి చెందినవారని పేర్కొన్నారు. పార్టీ విషయానికి వస్తే, నితిన్ నబీన్ తన బాస్ అని... పార్టీలో తాను కార్యకర్తను మాత్రమేనని చెప్పారు.

# దమ్ముంటే నా విచారణ వీడియో బయటపెట్టాలి



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. అన్నీ నిరాధారమైన ఆరోపణలు.. సొల్లు పురాణమే. ముగ్గురు అధికారులు కలిసి ప్రశ్నించారు. నన్ను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం. నేను ఏమైనా హోంమంత్రినా?. నేను అప్పుడేమైనా హోంమంత్రిగా పని చేశానా?. నేనే వాళ్లకు వంద ప్రశ్నలు వేశాను. రేవంత్ రెడ్డి బావమరిది బాగోతాన్ని బయటపెట్టాను. అందుకే నాకు సిట్‌తో నోటీసులు ఇప్పించాడు. దమ్ముంటే బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపించండి. బొగ్గు కుంభకోణానికి కింగ్‌పిన్ రేవంత్ బావమరిదే. తప్పు చేయకపోతే రేవంత్ బావమరిదిపై విచారణకు ఆదేశించాలి. మేము అన్ని ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నాం. రేవంత్ నిజాయితీపరుడైతే సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి అని తెలియజేశారు.

# సమస్య వస్తే ఇంటివద్దకే పోలీసులు.

ప్రజా గొంతుక డెస్క్ బాధితులకు అండగా నిలబడేందుకు ఇటువంటి నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ పోలీసు శాఖ నిర్ణయం తీసుకుంది. ఇకపై పోలీస్ స్టేషన్ కు వచ్చిఫిర్యాదుచేయడానికి భయపడే వారు ఎవరైనా ఫోన్ చేస్తే చాలు వెంటనే పోలీసులు మీ ఇంటికే వచ్చి ఫిర్యాదులను నమోదు చేసుకుంటారని, తర్వాత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తారని తెలంగాణ పోలీసు శాఖ వెల్లడించింది.దీనివల్ల బాధితులకు మానసిక ధైర్యం కలగడమే కాకుండా, పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్లకు ఇది ఎంతో ఊరటనిస్తుంది. ఈ కొత్త విధానం వల్ల పోలీసు వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.



# రెండు కోట్ల ఆస్తి దానం చేసిన దంపతులు

ప్రజా గొంతుక డెస్క్ నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం, జయదుర్గం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. సంతానం లేని బొచ్చు పెద్ద వీరభద్రుడు, వెంకటేశ్వరమ్మ దంపతులు తమకు చెందిన సుమారు రూ.2 కోట్ల విలువైన ఆస్తిని మాధవరం రామాలయానికి విరాళంగా అందజేశారు.గ్రామ పెద్దల సమక్షంలో ఆస్తికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారికంగా పూర్తి చేశారు.



# అధికారులు రిటైరైనా వదిలి పెట్టం



ప్రజా గొంతుక డెస్క్ ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో పాల్గొన్న అధికారుల ను రిటైర్ అయిన తర్వాత కూడా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.మాజీ మంత్రి కేటీఆర్.. సీఎం రేవంత్ పై కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రజా సమస్యలు పరిష్కరించక పోతే రేవంత్ రెడ్డిని వదిలేది లేదని హెచ్చరించారు. సుప్రీంకోర్టు కంటే రేవంత్‌రెడ్డి సిట్ పెద్దదా అని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆరోపణలు చేశారు. బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బొగ్గు కుంభకోణంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూడా భాగస్వామ్యం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కోల్ మినిస్టర్ కిషన్.. ఈ విషయంలో మౌనంగా ఉన్నారని చెప్పుకొచ్చారు.

# పెండింగ్ చలాన్లపై ఇబ్బంది పెట్టొద్దు





ప్రజా గొంతుక డెస్క్ చలాన్లను రోడ్డుపైనే చెల్లించాలని వాహనదారులను బలవంతపెట్టొద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది.చలాన్లు చెల్లించాలని బైక్ కీస్ లాక్కోవడం, వాహనాన్ని ఆపేయడం లాంటివి చేయొద్దని తెలిపింది. వాహనం ఆపినప్పుడు వాహనదారులు స్వచ్ఛందంగా చలాన్లు చెల్లిస్తే పోలీసులు వసూలు చేసుకోవచ్చని కోర్టు పేర్కొంది. వాహనదారులు చెల్లించడానికి ఇష్టపడని పక్షంలో చట్టప్రకారం కోర్టు నోటీసులివ్వాలని ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా చలాన్లు వసూలు చేస్తున్నారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై న్యాయవాది విజరు గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బందిపెడుతున్నారని పేర్కొన్నారు. దీంతో ట్రాఫిక్ పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం21
జనవరి2026

# పాఠశాల విద్యార్థులకు భోజనం ఏర్పాటు.



గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమతా నర్సింలు ఆధ్వర్యంలో,శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 20 :మెదక్ జిల్లా. శివంపేట మండలం,దంతాన్ పల్లి పాఠశాలలో గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సెక్రెటరీ యుగంధర్, గ్రామ ఉపసర్పంచ్,గ్రామ వార్డు మెంబర్స్ కుల్ల సిదిరాములు నిమ్మల సంపత్ రావు, గ్రామస్తులు నిమ్మల పోషన్ రావు,గొల్ల గోపాల్,గజేంద్రుల శ్రీశైలం,గొల్ల రాజు, యువకులు సంపత్,మహేందర్, రాహుల్,అభి,అనిల్, జెశ్వంత్,వినోద్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కొంతన్ పల్లి లో చింతల విజయ వెంకట్రాంరెడ్డి ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 20: మెదక్ జిల్లా. శివంపేట మండలం,కొంతన్ పల్లి గ్రామానికి చెందిన కోమటి పెంటమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున రాత్రి మృతి చెందడం జరిగింది.ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాంరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 5,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోలారం కుమార్, వార్డు మెంబర్ నెంబర్ సంతోష్ కుమార్, శంకర్, కళాకాంతి వెంకటేష్, ప్రసాద్, భూమలింగం మరియు గ్రామ పాలక మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# బిజెపి జాతీయ నూతన అధ్యక్షుడిగా నితిన్ నబిన్.

శుభాకాంక్షలు తెలిపిన బిజెపి సీనియర్ నాయకులు వంజరి శ్యామ్.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 20: మెదక్ జిల్లా.



శివంపేట మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, యంగ్ అండ్ డైనమిక్ యువ నాయకుడు వంజరి శ్యామ్ బిజెపి పార్టీకి సిద్ధాంతాలకు, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు గారి ప్రియ శిష్యుడిగా చెప్పుకోవచ్చు.సాధారణ కార్యకర్తను కేంద్ర బిజెపి నూతన అధ్యక్షునిగా నితిన్ నబిన్ ను భారతీయ జనతా పార్టీ నియమించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గట్కరి, అమిషాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశసేవ ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నారని,పార్టీలో నిర్ణయాలు ఎంపిక అన్ని ప్రజాస్వామ్య యుతంగా జరుగుతాయని,అందరి కృషితోనే వరుసగా మూడుసార్లు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయడం జరిగిందని అన్నారు.భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన నితిన్ నబిన్ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన వంజరి శ్యామ్.

# సేవలను గుర్తించి మాలోత్ శివ, వజ్రం లకు సన్మానం



హితాన్ని కోరి మలిదశలో సేవలు కొనసాగించాలి గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 20 గార్ల బోధన రంగంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన, విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల ద్వారా సేవలు అందించిన మాలోత్ శివ, వజ్రం లను శంషాబాద్ ఎయిర్పోర్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న శ్రేణులతో కలిసి ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతుల అనంతరం, మూడు దశాబ్దాలకు పైగా విద్యార్థులకు విద్యాపరమైన బోధన సేవలు అందించి, విద్య ఉపాధ్యాయ రంగాలలో నెలకొన్న సమస్యలపై ఉద్యమాల ద్వారా పాల్గొని సేవలు అందించిన టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, విశ్రాంత టీచర్ మాలోత్ శివ, టి పి టి ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శిగా, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు విశ్రాంత టీచర్, మోటివేషనల్ స్పీకర్ వజ్రం నాగేశ్వరరావు లను, ఆ పాఠశాల హెచచవతీతీచం సిద్దబోయిన జోగయ్య, టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి ఈరు నాయక్, భూక్య మేఘ్యు, ఆ పాఠశాల సిబ్బందితో కలిసి శంషాబాద్ ఎయిర్పోర్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న, శాలువలతో ఘనంగా సన్మానించి, చిరు కానుకలు అందించి వారి సేవలను కొనియాడారు. సత్కార్యాలే జీవితానికి సార్ధకత అని తలచి, విశ్రాంత మలిదశలో సైతం తమకు ఉన్న విద్య, నైపుణ్యా అనుభవాల ద్వారా సమాజ హితాన్ని కోరి సేవలు అందించాలని గంగావత్ వెంకన్న హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జి సంపత్, రమేష్, ఆ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రభుత్వ భవనంలోకి మార్చాలి

కుత్బుల్లాపూర్ జనవరి 20 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రస్తుతం సూరారం చౌరస్తా లో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని జిహెచచవతీతీచంసి సర్కిల్ బహదూర్ పల్లి డివిజన్ ప్రాంతానికి బదిలీ చేయవలసిందిగా ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు మైనంపల్లి హనుమంతరావు ను కోరిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి.ప్రస్తుతం సూరారం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉన్న ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు నెలకొని ఉన్నాయని ప్రతిరోజు కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రోడ్డు వెడల్పు తక్కువగా ఉండడం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల ట్రాఫిక్ జాములు తరచూ జరుగుతున్నాయన్నారు.జోనల్ కమిషనర్ సందీప్ జో తో మాట్లాడిన మైనంపల్లి హనుమంతరావు వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జోనల్ కమిషనర్ వారికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఆకుల ప్రేమ్ కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణ హిందూ ఐక్యత సభ కోసం ప్రత్యేక సమావేశం



కుత్బుల్లాపూర్ జనవరి 20 ( ప్రజా గొంతుక )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చింతల్? లోని జై 'స్ బాంక్వెట్ హాల్ లో హిందూ ఐక్యతపై ఒక కీలకమైన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ద్వారా 2026 జనవరి 24న బాలాపూర్?లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభ , హిందూ ఐక్యత సభకు సంబంధించిన ఏర్పాట్లు కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికినియోజకవర్గ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డి,సహ-కన్వీనర్ కట్టా కుమార్,ప్రముఖ హిందూ నాయకులు గరిగే శేఖర్ , పులి బాలరాం , కంది శ్రీ రాములు ,బీజేపీ ఓబీసీ నాయకులు శ్రీధర్ ,నల్ల జై శంకర్ గౌడ్, గాజుల లక్ష్మీ, సుజాత, చంద్రకళ, మహేశ్వరి, డోలీ రజనీకాంత్ , సుబ్బా రావు, కృష్ణయ్య, సిద్ది రాములు, వేణు గోపాల్,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,వివిధ హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ....హిందూ సమాజంపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, కబ్జాలు, దేవాలయ భూముల పరిరక్షణ వంటి అంశాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలంటే హిందువులంతా ఏకతాటిపై నిలబడి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.2026 జనవరి 24న బాలాపూర్?లో జరగనున్న ధర్మ రక్షణ సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల హిందువులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.బాలాపూర్ సభకు వెళ్లేందుకు ఆసక్తి ఉన్న వారుకుత్బుల్లాపూర్ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను సంప్రదించవలసిందిగా సమావేశం ద్వారా విజ్ఞప్తి చేశారు.



# సీఎంచెక్కులు పంపిణీ చేసిన కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 20 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన చాపల లక్ష్మి, గుడ్డి భారతమ్మ, డి దేవి, రఫియా బేగం, బిరిదర్ సునీత, ఆవుల తిరుమలేష్ లకు గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు.వారికి మంగళవారం తన నివాసం వద్ద నాలుగు లక్షల రూపాయల సిఎంఆరచవతీతీచఫ్ చెక్కులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ....ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా లు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆరచవతీతీచఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, చాంద్ పాషా, కృష్ణ యాదవ్, నర్సింగరావు, గుబ్బల రమణ, గుమస్తా మధుసూదన్, జహంగీర్, బలరాం, ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సంతోష్ గుప్తా, చోటు, బురాన్, నాగలక్ష్మి, శోభ, ధరణి, లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం..

నల్గొండ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్. ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: విద్యా పేద విద్యార్థులకు అభినందించడం కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ,ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల పరీక్షల నిమిత్తం వారికి సులభమైన రీతిలో అర్థమయ్యే విధంగా పరీక్షలకు తయారుచేయడం కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను తమ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, సామాజిక స్పృహతో అందరికీ విద్యను అందించడమే లక్ష్యంగా తమ కార్యకలాపాలను కొనసాగించడం అభినందనీయమని పౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జంగారెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు బొమ్మరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






### ఉద్యాన శాఖ అధికారి విద్యాసాగర్,ఎరుగండ్లపల్లి

## రైతుకు డ్రిప్ పైప్ లైన్ పంపిణీ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలం ఎరుగండ్ల పల్లి కి చెందిన రైతుకు ప్రభుత్వం నుంచి మంజూరైన డ్రిప్ పైప్ లైన్ మునుగోడు నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారి విద్యాసాగర్ మంగళవారం నాడు రైతు ఫంగశ్రీనుకు పంపిణీ చేశారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ బొప్పాయిసాగులో అధికమైన పద్ధతులను పాటించాలని తెలిపారు. బొప్పాయికి పురుగు మందులు పిచికారి చేసే పరికరాలను వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతుకు వివరించారు.

## పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి. జిల్లా సహాయకార్యదర్శి గాజుల శశికిరణ్




ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు జనవరి 23 ,24 ,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని (పి.డి.ఎస్.యు) జిల్లా సహాయకార్యదర్శి గాజుల శశికిరణ్ , అన్నారు.తల్లాడ మండలం లో క్రీస్తుజ్యోతి జూనియర్ కళాశాలలో లోని (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 దశాబ్దాలుగా తెలుగు నాట విద్యార్థి సమరశీలోధ్యమానికి సంకేతంగా నిలిచింది. ఎందరికో చైతన్యపు బాటను విజ్ఞాన కాంతిని,సమస్యల పై పోరాడే జీవితాన్ని అందించిన సంస్థ. హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీల సమస్యల దాకా,హై స్కూల్ అంశాల నుంచి వృత్తి విద్య కళాశాల దాకా ఎన్నో పోరాటాలు చేసి,ఎన్నో విజయాలు సాధించింది. అవినీతిని నిలదీసింది. ప్రభుత్వాలను నిగ్గ దీసింది. ప్రశ్నించింది. విద్య రంగాన్ని శాస్త్రీయ,విజ్ఞాన వెలుగులు అందించాలని, విద్యార్థులు సమాజంతో అనుబంధనంగా జీవించాలనే లక్ష్యంతో పనిచేసింది. పి డి ఎస్ యు సంస్థ తన 23వ రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో 2026 జనవరి 23 24 25 తేదీలలో జరుపుకోబోతుంది. ఈ సభలో ఒక చరిత్రక నేపథ్యంలో జరుగుతున్నాయి. విద్యార్థి లోకం, ప్రజాస్వామిక వాదులు ఈ సభలను విజయవంతం చేసే కృషిలో పాల్గొనాలని కోరుతున్నాం. తరగతి గదే సమాజపు గవక్షం – రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే తీరని, వెలుగు పూజలను, మేదో వికాసాన్ని అందించే ఒక ప్రయోగషాల అలాంటి తరగతి గదిని నేటి పాలకులు విజ్ఞాన బండగారంలో మతోన్మాద విషయాన్ని కులోన్మాదా కుళ్లను, ఇరుకు మనస్తత్వాన్ని కారకు కాసాయి తనన్ని, వినియోగదారి సంస్కృతిని, నూరిపోయడానికి కొత్త కొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. నూతన విద్యా విధానం పేరుతో చరిత్రనే వెనుకకు తిప్పే పాఠ్యాంశాలను చెప్పిస్తున్నారు. పెట్టుబడి పని ముట్టుగా తయారు చేయడానికి పూనుకుంటున్నారు. చరిత్రను వక్రీకరిస్తూ, విషాన్ని, ప్రజల మధ్య విభజనను ఒక పతాకం ప్రకారం నూరిపోసే యత్నం చేస్తున్నారు. అందుకే ్రాణూఖ విద్యార్థి లోకాన్ని ఆ సమత, మమతల, విజ్ఞాన,వికాస, చైతన్య,వెలుగుల వైపు నడిపించాలని కృషి చేస్తున్నది. అందులో భాగంగానే తన ఉద్యమాలను,కర్తవ్యాలను నెమరు వేసుకుని, మరిన్ని సమాజా, విద్యారంగా భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకునేందుకు ఈ మహాసభలను జరుపుకుంటున్నది.విద్యార్థి లోకం,విద్యారంగా మేధావులు పాల్గొని,విజయవంతం చేయాలని కోరుతున్నది. ఈ కార్యక్రమంలో ్రాణూఖ నాయకులు ఝాన్సీ, అంకిత, శిరీష , తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆర్జిత సేవా టికెట్ల ఆదాయం లెక్కింపు.

ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో పట్నం వారం సందర్భంగా శనివారం మరియు ఆదివారము మరియు సోమవారం రోజున మూడు రోజులకు కలిపి ఆర్జిత సేవా టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం 75 లక్షల 81 254 రూపాయలుగా ఆదాయం వచ్చిందని ఒక ప్రకటనలో తెలిపారు.




## బొగ్గు స్కాం బయట పెట్టినందుకే డైవర్షన్ పాలిటిక్స్

కుత్బుల్లాపూర్ జనవరి 20 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ను మంగళవారం సిట్ విచారణ సందర్భంగా బిఆరచవతీతీచస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసిన మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బిడ్డా రేవంత్ రెడ్డి..నువ్వు ఎన్ని నోటీసులు పంపినా.. ఎన్ని విచారణలకు పిలిచినా.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరే వరకు నిన్ను విడిచి పెట్టేది లేదు. నీ తాటాకు చప్పుళ్లకు బీఆరచవతీతీచస్ పార్టీ భయపడదని, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో నీకు ప్రజలు దిమ్మదిరిగే విధంగా జవాబు చెబుతారు చూస్కో అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాటు దేరిన కార్యకర్తలం, బయమెరుగని ఉద్యమకారులం మేము అని అన్నారు. మీరెన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాల నివారణే ప్రభుత్వ లక్ష్యం. మంత్రి సీతక్క

అరైవ్. ఎ లైవ్ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ నమూనాను ఆవిష్కరించిన మంత్రి సీతక్క కామారెడ్డి ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "అర్రివేలీవ్ " కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క (దానసరి అనసూయ) నూతన హెల్మెట్ నమూనాను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కొత్త హెల్మెట్ నమూనా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో పాటు, సౌకర్యవంతంగా, తేలికగా రూపొందించబడిందని తెలిపారు. యువతతో పాటు అన్ని వయస్సుల వారు హెల్మెట్?ను నిత్యం వినియోగించేలా అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగానే "అరివే. అలీవ్ " కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతా స్పృహను పెంచుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రవాణా శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు శివునికిలింగాభిషేకం

-సద్దలోనిపాల్ గ్రామంలో శివాలయం యందు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శివాలయశీలోనేడుశివలింగాభిషేకం ఎలుక హరికృష్ణ తండ్రి తిమ్మ య్య దంపతులు స్వామివారికి చేయించారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు,శ్రీకృష్ణ స్వామి అర్చకు లుపాండు స్వామి,ఈ పూజలో పాల్గొన్నారు.



## పలువురు నాయకులు కాంగ్రెస్ గూటిలోకి.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణంలోని పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి క్యాంపు కార్యాలయంలో చేర్యాల పట్టణానికి చెందిన జెన్కో ( పాల్వంచ) లో పనిచేసిన ా.జు గా రిటైర్డ్ కాటం సంజీవ్ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేసి ఎ=ా తీసుకున్న ముస్త్యాల తేజ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కాటం సంజీవ్ ఆధ్వర్యంలో సుమారు దాదాపుగా పట్టణానికి చెందిన వందకు పైగా కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. ఈ సందర్భంగా కాటన్ సంజీవ్ మాట్లాడుతూ , పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాల్లో ముందుకు తీసుకొస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, ముస్త్యాల కిష్టయ్య, కొమురవెల్లి మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, భూమిగారి మనోహర్, పుర్మా ఆగం రెడ్డి, మాజీ కౌన్సిలర్ గుడ్ల సంజీవులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తడక లింగం, తాటికొండ సదానందం తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక కొమురవెల్లి : మండలంలోని గురువన్నపేట గ్రామానికి చెందిన గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ పుట్ట స్వామి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గురువన్నపేట గ్రామ సర్పంచ్ జహంగీర్ గౌడ్ తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 23న హుండీ లెక్కింపు...

ప్రజా గొంతుక భీమదేవరపల్లి:-హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో హుండీ నీ ఈనెల 23వ తేదీన లెక్కింపు చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2026వ సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాలు పూర్తయిన సందర్భంగా ఉండి లెక్కింపు చేస్తున్నట్లు తెలిపారు.. హుండీ లెక్కింపులో ఆసక్తి గలవారు పాల్గొనాలని సూచించారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం21
జనవరి2026

# సర్పంచ్ లు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి -- మంత్రి సీతక్క

గ్రామాలకు సేవ చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గ్రామాలను ఎంపిక చేయాలి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రతి సర్పంచ్ పని చేయాలని పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మంగళవారం జిల్లా కేంద్రం లోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని





మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి పునాది లాంటివని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని తెలిపారు. త్రాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రజలతో నిరంతరం సమన్వయం తో పారదర్శకంగా పాలన సాగించాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి దిశగా సమర్థవంతంగా సేవలందించి, జిల్లాలోని గ్రామాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గ్రామాభివృద్ధి సంబంధిత కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పరిశుభ్రత, త్రాగునీరు, పచ్చదనం, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే గ్రామాలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టే పనులన్నీ నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన కొమ్మూరి.

ప్రజా గొంతుక చేర్యాల: జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు కాటం సంజీవ్ మరియు ముస్త్యాల తేజ తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సీతక్కతో మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో జనగామను, మరియు చేర్యాల మున్సిపాలిటీని గ్రామీణ అభివృద్ధికి, పంచాయతీరాజ్ పనులు మౌలిక వసతుల కల్పించాలని ఆమెను కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల వ్యూహాలు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ తీసుకోవాల్సిన కార్యాచరణ అంశాలపై సీతక్కతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీని మరియు చేర్యాల మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని గ్రామీణ ప్రాంతాలే కాక మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలను కూడా సమగ్రంగా పరిష్కరించే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలిచే విధంగా పార్టీ వ్యూహాలు ఉండాలని ఆమె అన్నారు. అలాగే త్వరలో జనగామ నియోజకవర్గాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించిన అభివృద్ధి పరంగా వేగవంతం చేస్తామని మంత్రి సీతక్క కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శంకరయ్య మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు.

ప్రజా గొంతుక చేర్యాల : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పట్టణ సీనియర్ నాయకుడు ముస్త్యాల శంకరయ్య (75) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మంగళవారం పార్థివ దేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబానికి పరామర్శించి ఓదార్చారు. సంతాపం ప్రకటించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా ఉంటూ ఏఐటీయూసీ, బీకేఎంయూ సంఘాలలో పదవుల్లో పనిచేస్తూ చేర్యాల ప్రాంతంలో జరిగిన అనేక ఉద్యమాలతో కీలక పాత్ర పోషించి సీపీఐ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. శంకరయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని, వారి ఆశయ సాధన కోసం పనిచేస్తామని పేర్కొన్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, రామగల్ల నరేష్, మండల కోశాధికారి నంగి కనకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, గోమారపు నర్సయ్య, మాజీ మావోయిస్టు పార్టీ నాయకుడు ఆరే సాయన్న తదితరులు ఉన్నారు.



## కూడెల్లి రామలింగేశ్వర స్వామి దర్శణం చేసుకున్న రామకోటి రామరాజు దంపతులు

దక్షిణ కాశిగా విరాజిల్లుతున్న కూడెల్లి రామలింగేశ్వర స్వామి దక్షణ కాశిగా విరాజిల్లుతున్న కూడెల్లివాగు సమీపాన వెలిసిన పార్వతి సమేత రామలింగేశ్వర స్వామిని మంగళవారం నాడు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు దర్శించుకున్నారు.ఆలయం అర్చకులు సాకేత్ శర్మ ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ.... ఇక్కడ శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించారని ప్రతీతి.అందుకే రామలింగేశ్వర క్షేత్రంగా భక్తులు పిలుస్తున్నారన్నారు.కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా భక్తులు కోల్చుకుంటున్నారన్నారు. అనంతరం ఆలయం కమిటీ చైర్మన్ ఊషయ్య గారి రాజిరెడ్డి రామకోటి రామరాజును దేవాలయంలో ఘనంగా సన్మానించారు.



## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకూడదు..

డాక్టర్ ప్రహసిత్..వంగర గురుకుల పాఠశాల సందర్శన...ప్రజా గొంతుక భీమదేవరపల్లి:- విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకూడదని మానసిక ఆరోగ్య వైద్యులు డాక్టర్ ప్రహసిత్ సూచించారు.. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పివి రంగారావు గురుకుల పాఠశాలను సందర్శించారు.. అనంతరం మాట్లాడుతూ పరీక్ష సమయంలో ఒత్తిడికి గురికాకుండా, భవిష్యత్తు మార్గదర్శకత్వంపై కౌన్సిలింగ్ ఇచ్చారు.. పరీక్షల సమయంలో ఎంతసేపు నిద్ర పోవాలి, ఎలాంటి ఆహారం తీసుకోవాలి చదివిన విషయాలు, గుర్తుంచుకునేందుకు ఉపయోగపడే చిట్కాలు, పరీక్షలో ప్రశాంతంగా ప్రదర్శన ఎలా చేయాలనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు.. ఒత్తిడిని తగ్గించుకునేందుకు శ్వాస వాయమాలు విద్యార్థులతో చేయించారు.. మంచి మార్కులు సాధించాలంటే శారీరక మానసిక ఆరోగ్యం రెండు ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.. ఇతర సమాచారం కోసం టెలి మానస్ 14416 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఆరోగ్య సేవలు గురించి తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుల్తానా ఆఫ్రినా, డాక్టర్ రెహమాన్, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు..



## ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరించిన

జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనా రాయణ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో నేడు ప్రజా పక్షం జాతీయ దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అలాగే ఆయన మాట్లాడుతూ.. సమాజానికి ప్రజలకు మరియు ప్రభుత్వానికి సంధాన కర్తగా కీలకపాత్ర పోషిస్తుందని ఆయన అన్నా రు. అలాగే ఎక్కడైతే సమాజంలో సమ స్యలు ఉన్నాయో మరియు అక్కడ పారదొల్లడానికి ఈ జర్నలిజం పుట్టిందని ఆయన ఆకాంక్షించారు. మరియునూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలి యజేస్తూ దిన దినాన ప్రజా పక్షం అభి వృద్ధి చెందాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం జర్నలిస్టులు గోపాల్, రజనీకాంత్, కార్యాలయ సబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ

కామారెడ్డి ప్రజగొంతుక. ప్రతినిధి.?కామారెడ్డి పట్టణ నడిబొడ్డున రైల్వే స్టేషన్ సమీపంలోని ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ?మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ పేదల పెన్నిధి ఇందిరమ్మ అని అన్నారు.తన ప్రసంగంలో ఇందిరా గాంధీతో కామారెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.?కామారెడ్డి అంటేనే కాంగ్రెస్ కోట అని, ఇక్కడ ఇందిరా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని పేర్కొన్నారు.?గరీబీ హటావో దేశ్ కో బచావో నినాదంతో ఆమె దేశంలోని నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపారనీ అన్నారు.బ్యాంకుల జాతీయాకరణ వంటి విప్లవాత్మక



నిర్ణయాలు తీసుకున్న ధీశాలి ఆమె అని కొనియాడారు.కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యంలోని సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరుస్తామని హామీ ఇచ్చారు.?ఇంచార్జ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సాధికారతకు ఆద్యురాలు?ఇందిరా గాంధీ అని ఆడబిడ్డల ఆత్మగౌరవం దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ మహిళల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు.ఇందిరమ్మ రాజ్య స్థాపననేడు తెలంగాణలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం' దిశగా అడుగులు వేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు నీడ కల్పిస్తున్నామని తెలిపారు.ధైర్యానికి మారుపేరు ఉక్కు మహిళగా ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ దేశానికి దిక్సూచి అని, ఆమె చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని తెలిపారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సిద్ధాంతమే ఇందిరమ్మ మార్గం అనిదేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని, ఆమె త్యాగం వెలకట్టలేనిదని అన్నారు.కామారెడ్డి గడ్డపై ఇందిరమ్మ విగ్రహం సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని కోరారు. ఆనాడు ఇందిరమ్మ ప్రవేశపెట్టిన 20 సూత్రాల పథకమే నేడు అనేక సంక్షేమ పథకాలకు పునాది అని గుర్తు చేశారు.ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ ఎవరు మాట్లాడుతఇందిరా గాంధీ ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప శక్తి. ఆమె దూరదృష్టి వల్లే నేడు దేశం ఆహార భద్రతలో స్వయం సమృద్ధి సాధించింది. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామంలో ఆమె పథకాల గుర్తులు ఉన్నాయి.ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తామని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నూతన కార్యదర్శిగా తాటికల యాదగిరి ఎన్నిక

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ ఫేస్1 కాలనీ ప్రధాన కార్యదర్శిగా తాటికాయల యాదగిరిని కాలనీ ప్రజలు ప్రజాక్షేత్రంలో ప్రత్యక్షంగా రాజ్యాంగబద్ధమైన తమ ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ కాలనీ ఫేస్ 1 నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తాటికాయల యాదగిరి మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్లకు సహాయ సహకారాలు అందించడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను ఆ విషయం తెలుసుకున్న బోడుప్పల్ యువజన సంఘాల ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు ప్రత్యేకంగా తాటికల యాదగిరికి శాలువతోసత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది. కాంగ్రెస్ నాయకులు జున్న రాజు ,అధ్యక్షులు దయల మహేష్ అభినందనలుతెలియజేశారు .ఇంకా ఈ కార్యక్రమంలో 13 డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి దానగల అనిత యాదిగిరి శాలువాతో సత్కరించిఅభినందనలు

తెలియజేసిన వారిలో ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు జున్న రాజు, అధ్యక్షులు దయల మహేష్ అభినందనలు తెలియజేసిన వారిలో ఉన్నారు. ఇంకాఈకార్యక్రమంలోవేములబాలస్వామి,రాంపాకఉపేందర్,ముల్లోని కుంట్ల స్వామి,గాదరి క్రాంతికుమార్,ఇంద్రాలమహేష్,గంధమల్లరామచందర్,ఇంద్రాలఅశోక్ మహారాజ్ ,గంగపురం కుమార్. బాస్కుల జగన్నాథం.కొంగరి శ్రీరాములు. ఉక్కుర్తి రమేష్. తాంద్ర శీను.సోమిడి కిరణ్. గాదరి రవి.గాదరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## వెంకటాపురం మండలం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

వెంకటాపురం జనవరి 20 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం, బీసీ మరిగూడెం సర్పంచులు తాటి సరస్వతి, సురిటి రాజేశ్వరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీరాములు రమేష్, కాంగ్రెస్ నాయకులు లకుమల్ల మోహన్, గుండమల్ల కిరణ్, దర్ర రవి, లబ్ధిదారులు, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముచర్ల సత్యనారాయణ జయంతి సభను విజయవంతం

వలిగొండ జనవరి 20 ప్రజా గొంతుక ప్రతినిధి ధిక్కార స్వరం ప్రజాకవి వాగ్గేయకారుడు ముచర్ల సత్యనారాయణ జయంతి సభ తెలంగాణ క్రాంతిదళ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నేడు బుధవారం జరిగేసభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వలిగొండ అంబేద్కర్ చౌరస్తా లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా క్రాంతి దళ్ నాయకులు జక్కల మత్స్యగిరి మాట్లాడుతూ తెలంగాణ వాదం పుట్టింది ముచర్ల సత్యనారాయణ ఇంటి నుండే అని మరియు తెలంగాణ ను ఆంధ్రాలో కలిపితే జరగబోయే నష్టాన్ని ముందే ఊహించి పాటల మరియు కవిత్వాల రూపంలో హెచ్చరించిన మేధావి ముచర్ల సత్యనారాయణ అని




అన్నారు ఈకార్యక్రమంలో అఖిల భారత యాదవ్ సంఘం నాయకులు దేగల పాండరీ యాదవ్ బండ నరేష్ యాదవ్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు జినుకల కృష్ణ యాదవ్ బెల్లి నర్సింహ రాచకొండ రమేష్ జక్కల మత్స్యగిరి ఏర్పుల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో దుప్పట్లుదుస్తులుపంపిణీ

వెంకటాపురం, జనవరి 20 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలోని, సూరవీడు పంచాయతీ పరిధి కొండాపురం గ్రామంలో, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో దుప్పట్లు, దుస్తుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు టి.ఎస్. దివాకర ఆదేశాలతో, అభయ ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 20 నిరుపేద ఆదివాసీ కుటుంబాలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూరవీడు సర్పంచ్ ఇర్పా మురళి, ఉపసర్పంచ్ కొర్సా మురళి, జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు చెరుకూరి సతీష్ హాజరై లబ్ధిదారులకు దుప్పట్లు, దుస్తులు అందజేశారు. సర్పంచ్ ఇర్పా మురళి మాట్లాడుతూ మారుమూల మండలమైన వెంకటాపురంలోని కొండాపురం గ్రామంలో నిరుపేద ఆదివాసీలకు రెడ్ క్రాస్ సేవలు అందడం హర్షణీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని మారుమూల ప్రాంతాలకు విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 6 కుర్తాలు, 44 పిన్నీలు, 44 బ్లౌజులు, 16 బ్లాంకెట్లు, 44 నెక్కర్లు, 6 పైజామాలు, 26 ట్రౌజర్లు, 66 షర్టులు తదితర దుస్తులు పంపిణీ చేశారు. గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడపరాదు.. సి ఐ గోవిందరెడ్డి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి మేడిపల్లి క్రోమా సెంటర్ వద్ద జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం 2026 లో భాగంగా మద్యం తాగి వాహనం నడపరాదు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సి ఐ గోవిందరెడ్డి మాట్లాడుతూమద్యం తాగి వాహనం నడపడం ద్వారా జరిగే ప్రమాదాలను ప్రజలకు వివరించడం జరిగినది. ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడపడం ద్వారా వాన దారుడు రోడ్లపై తమ విలువైన ప్రాణాలను కోల్పోవడం కాకుండా వారి కుటుంబానికి పిల్లలకు తీరని దుఃఖశోకాన్ని ఇస్తున్నాడు. మద్యం తాగడం ద్వారా విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి తద్వారా తన నిర్ణయ సామర్థ్యాన్ని కోల్పోతున్నాడు. ఆ క్షణంలో చిన్న






పొరపాటు వల్ల పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే మద్యం తాగి వాహనం నడపడం అనేది చట్టపరమైన నేరం మాత్రమే కాదు తద్వారా సమాజానికి ఒక ఘోరమైన ప్రమాదాన్ని హెచ్చరిస్తుంది. ఒకవేళ ప్రయాణం తప్పనిసరి అయితే క్యాబ్ గాని ,ఆటోల కానీ, మిత్రుల ద్వారా గాని మీ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి .అందుకే మీ కుటుంబం కోసం ,సమాజం కోసం ,మీ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించే క్రమంలో వాహనదారుడు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలి, సీట్ బెల్ట్ ధరించాలి ,అలాగే వేగ నియంత్రణ పాటించాలి. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు నరసింగరావు, ఉదయ్ భాస్కర్, తిరుపతి లతోపాటు పోలీస్ సిబ్బంది ప్రజలు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు



### సీఎం కప్ ఆటల పోటీల కార్యక్రమంలో

## ముఖ్యఅతిథిగా మల్లారం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో లూర్దు మాత హై స్కూల్ నందు జరుగుతున్న కస్టర్ స్థాయి సీఎం కప్ ఆటల పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తల్లాడ మండలం మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకి ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థి విద్యార్థులకు ఆటలు కూడా చాలా విధంగా ఉపయోగపడతాయని విద్యారంగం తో పాటు స్పోర్ట్స్ కోటాలో కూడా చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని విద్యార్థులు అంతా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, యూనివర్సల్ పిటి సార్ నాగేశ్వరరావు, లూర్దు మాత హై స్కూల్ పిటి సార్ చలపతి సార్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అరైవ్..అలైవ్ కార్యక్రమానికి హెల్మెట్ల అందజేత



రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి.. హెల్మెట్ ను ధరించండి.. విలువైన ప్రాణాలను కాపాడుకోండిఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి సహకారంతోఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ సమన్వయకర్త డాక్టర్ బాలుకామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ రోజు పోలీసు శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్..అలైవ్ కార్యక్రమానికి కావలసిన హెల్మెట్లను ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి సహకారంతో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర మరియు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి,ట్రాఫిక్ ఎసచవతీతీచ మహేష్ కి అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో భాగంగా రక్తదానం చేసిన రక్తదాతలకు ఇప్పటివరకు 2500 ల హెల్మెట్లను దాతల సహకారంతో అందజేయడం జరిగిందని,రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి హెల్మెట్ ను ధరించండి మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదంతో అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని రక్తదానంతో పాటుగా విలువైన ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు రానున్న రోజుల్లో తల సేమియా బాధిత చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించడమే కాకుండా మరిన్ని హెల్మెట్లను రాష్ట్రవ్యాప్తంగా అందజేస్తామని తెలియజేశారు. రక్తదాన శిబిరాల నిర్వహించడమే కాకుండా హెల్మెట్లను అందజేస్తున్న కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్,ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్,గంప ప్రసాద్,పర్శ వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.



## లక్ష్మీపురం గ్రామంలో ఐ మాక్స్ లైట్లు ఏర్పాటు.

ప్రజా గొంతుక (జనవరి 20 )కాల్వ శ్రీరాంపూర్ : మండలం లోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మ్యాకల లావణ్య జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ పొదుపు,మెరుగైన వెలుతురు కోసం ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ లావణ్య జనార్దన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ జంగిలి తిరుపతి,వార్డ్ సభ్యులు పంచిక రజిత మల్లేష్,బోయిని చందర్,బోయిని పూల ఐలయ్య, ఉమ్మారెడ్డి చంద్రకళ,సమ్మిరెడ్డి, కొండిల్ల అశోక్, నల్లకొండిల్ల సుజాత స్వామి,నల్లకొండిల్ల లింగయ్య, కార్యదర్శి మాదాసి ప్రసద్, తదితరులు ఉన్నారు. .




## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు..

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని పాత పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం గ్రామ సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ పోటీలలో పినపాక, మంగాపురం, అంబేద్కర్ నగర్, కొండవటిమెట్ట గ్రామాల యువ క్రీడాకారులు వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ ఆడనున్నారు. క్రీడాకారులకు భోజన ఏర్పాటు, క్రీడల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు ఆయన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

6

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం21
జనవరి2026

## పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100%ఉత్తీర్ణత సాధించాలి -






జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజలి.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 20 జనవరి 2026. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లోని , పలు పాఠశాలలను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భనలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను , ఉపాధ్యాయుల టీచింగ్ డైరీ లను , విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యం లను , ఉపాధ్యాయుల తరగతి బోధనను , మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం ను వడ్డించాలని తెలిపారు. అలాగే పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఏ.ఎం. ఓ గారు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని , కష్టపడి చదవాలని తెలిపారు. ఉదయం,సాయంత్రం జరుగుతున్న ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎం.ఆర్.సి.కార్యాలయం ను ఏ.ఎం. ఓ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. అలాగే ఫిబ్రవరి మాసం లో 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మూడవ తరగతి విద్యార్థులకు తెలుగు ,ఇంగ్లీష్,గణితం సబ్జెక్ట్స్ పై ఎస్.సి.ఈ . ఆర్.టి వారు నిర్వహిస్తున్న ఫౌండేషన్ ఆఫ్ లెర్నింగ్ స్టడీ సర్వే ఎగ్జామ్ ఉంది కావున ఉపాధ్యాయులు విధిగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాల, ఎకో క్లబ్స్,తదితర అంశాలపై ఉపాధ్యాయుల కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ,ప్రభాకర రావు మరియు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కిషోర్ ,రవి, రామాచారి, సూరయ్య, అనిల్ ,మాధురి,జగన్మోహన్, కృష్ణమూర్తి,బిక్షపతి,ఈర్య, తేజస్విని, టీవీ సత్యనారాయణ,స్వామి,నర్సింహారెడ్డి, ఎం. ఆర్.సి.సిబ్బంది అశోక్,స్వప్న, సీఆర్పీ లు సంపత్ ,బాలు ,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా ప్రచారం.-అరైవ్ అలైవ్



ప్రజా గొంతుక న్యూస్ జనవరి 20 / కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ఈ "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని టూ టౌన్ ఎస్ హెచ్ ఓ డి. ప్రతాప్ ఆధ్వర్యంలో లారీ అసోసియేషన్ బొగ్గు టిప్పర్స్ వారికి మంగళవారం లారీ డ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అధ్యక్షుడు అధ్యక్షత వహించారు. రోడ్డు ప్రమాదాలు మరియు వాటి వల్ల జరిగే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించడం. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మరియు అతివేగాన్ని నియంత్రించడంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం. ముఖ్య ఉద్దేశమని ,ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ"మద్యం సేవించి వాహనం నడపడం అంటే.. మన మరణ శాసనాన్ని మనమే రాసుకోవడమే." లారీ డ్రైవర్లు చేసే చిన్న పొరపాటు, ఒక నిమిషం మత్తు.. ఎన్నో కుటుంబాల్లో తీరని చీకట్లను నింపుతోంది. నేటి సమాజంలో "నన్నెవరు ఆపుతారులే" అనే ధీమాతో, సరైన పత్రాలు లేకుండా, మద్యం మత్తులో వాహనాలు నడపడం ఒక సామాజిక నేరంగా మారుతోంది. ఒక లారీ డ్రైవర్?పై అతని భార్య, పిల్లలు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఆధారపడి ఉంటారు. డ్రైవర్ మద్యం తాగి వాహనం నడిపి ప్రమాదానికి గురైతే, ఆ కుటుంబం వీధిన పడుతుంది. ఇంటి యజమానిని కోల్పోయిన ఆ కుటుంబం పడే ఆవేదన వర్ణనాతీతం. మీ సరదా కోసం తాగే మద్యం, మీ పిల్లల భవిష్యత్తును తాకట్టు పెడుతుందని మరువకండి. పత్రాలు లేని ప్రయాణం.. ప్రమాదానికి సంకేతంచాలామంది డ్రైవర్లు లైసెన్స్, ఫిట్?నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వంటి కీలక పత్రాలు లేకుండానే రహదారులపైకి వస్తున్నారు. "పోలీసులు ఆపరులే" లేదా "మేనేజ్ చేయొచ్చులే" అనే అతివిశ్వాసం ప్రాణాల మీదకు తెస్తోంది. సరైన శిక్షణ, అర్హత లేకుండా భారీ వాహనాలను నడపడం వల్ల రోడ్డుపై వెళ్లే అమాయక ప్రజలు బలవుతున్నారు. ఇది కేవలం మీ వ్యక్తిగత విషయం కాదు, సమాజానికి మీరు చేస్తున్న ద్రోహం. స్టీరింగ్ పట్టేముందు మద్యాన్ని తాకకండి. ప్రాణం కంటే మత్తు ఏదీ ఎక్కువ కాదు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకోండి. మీరు క్షేమంగా ఇంటికి వెళ్తేనే మీ కుటుంబం సంతోషంగా ఉంటుంది. రోడ్డుపై మీతో పాటు ప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలకు కూడా మీరే బాధ్యులు. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ టూ టౌన్ సీఐ డి ప్రతాప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు: అదనపు కలెక్టర్ డి.వేణు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పవిత్ర రంజాన్ మాసాన్ని ప్రశాంతంగా, సౌహార్ద వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్?లో రంజాన్ మాసం ఏర్పాట్లపై ఆర్డీఓలు బి.గంగయ్య, సురేశ్?లతో కలిసి సంబంధిత అధికారులతో ఆయన రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధితో పాటు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీల్లో రంజాన్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. హోటళ్లు 24 గంటలు నడిపే అంశంపై పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని తెలిపారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరా అందిస్తామని స్పష్టం చేశారు.ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, త్రాగునీరు లేదా విద్యుత్?కు సంబంధించి సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా ఈద్గాలు, కబ్రిస్తాన్లలో పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల పరిధిలోని మసీదుల జాబితా సిద్ధం చేసి, రెగ్యులర్?గా పారిశుధ్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పండుగ సందర్భంగా మార్కెట్ల వద్ద మహిళలు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మసీదు పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మసీదు సమీపంలో దేవాలయాలు ఉన్నచోట ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్య వాతావరణం నెలకొనేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సర ప్రవేశాల పోస్టర్?ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్, తహసిల్దార్ రాజ్ కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ సన ఫక్రుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ అమీనాబాద్ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 20 జనవరి 2026.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ లో 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్ల ను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఈనెల 28 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. చెన్నారావుపేట మండలంలోని ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరు. కార్పొరేట్ స్థాయిలో విద్య మోడల్స్ స్కూళ్లలో అందుతుంది . ప్రతి ఏడాది మంచి ఫలితాలు వస్తున్నాయి .ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరనీ అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి చిట్ట జ్యోతి గారు తెలియజేశారు. మోడల్ స్కూల్ అమీనాబాద్ ప్రత్యేకతలు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య అధునాతనమైన ల్యాబ్లు (ఫిజిక్స్ ,కెమిస్ట్రీ, బోటనీ ,జువాలజీ) ప్రతి సంవత్సరం నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక అవుతున్న మా విద్యార్థులు బిసి ఎస్సి ఎస్టి విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కలదు ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైయర్ సౌకర్యం కలదు డిజిటల్ క్లాసెస్ ద్వారా విద్యా బోధన, ఇంటర్నెట్ సౌకర్యం బ్యూటీ, వెల్నెస్ మరియు హెల్త్ కేర్ ఒకేషనల్ ప్రత్యేక కోర్సులు బాలికలకు ప్రత్యేక కరాటే తరగతులు యోగ మరియు మ్యూజిక్ తరగతులు . ఆన్లైన్లో దరఖాస్తు చేయు విధానం. జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 తేదీ వరకు విద్యార్థులు ఆన్లైన్లో టీజీఎమచవతీతీచస్ . జిఓ వి డాట్.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. హాల్ టికెట్లు ఏప్రిల్ 9వ తేదీ లోపు డౌన్లోడ్ చేసుకోవాలి .ఏప్రిల్ 19 ప్రవేశ పరీక్ష ఆరవ తరగతికి ఉదయం 10 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 7 నుండి 10 తరగతులకు రెండు నుండి నాలుగు గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది .మే నెలలో విద్యార్థుల మెరిట్ జాబితా ప్రచురణ , సర్టిఫికెట్ పరిశీలన ఉంటుంది

## సాయి కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చిక్కిరి శ్రీకాంత్



(టిఎసచవతీతీచసచవతీతీచ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బిఆరచవతీతీచస్ పార్టీ యువ నాయకులు సాయి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (టిఎసచవతీతీచసచవతీతీచ) చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. సాయి రెడ్డి తన స్వయంకృషితో ప్రజలలో పేరు తెచ్చుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ.. పిలవగానే వెంటనే స్పందించి స్కూల్స్ లలో విద్యార్థిని విద్యార్థుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా ముందు అడుగులు వేయడం లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలియజేస్తూ.. ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎప్పుడూ ఇలాగే ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రజల ఆదరణ పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు




## పోలీసుల భద్రతవారోత్సవాలురోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:భీమారం మండల కేంద్రంలోని బస్టాండ్ పరిధిలో మంగళవారం రోజున పోలీసు భద్రత, రోడ్డు భద్రతపై అవగాహనవారతోత్సవాల సందర్భంగా పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, శాంతి భద్రతలు భంగం కలగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, ఆలయాలు, మార్కెట్లు, ప్రధాన రహదారులపై అదనపు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు జర్నలిస్టులు మరియు రాజకీయ నాయకులతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు. ప్రజలు పోలీసుల సూచనలకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారతోత్సవాలు శాంతియుతంగా, సురక్షితంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, పోగుల మల్లేష్, సాయిని శ్రీకాంత్, తైదల రాజన్న, కలగూర ప్రవీణ్ సంపత్ రెడ్డి, నాంపల్లి చంద్రశేఖర్, భగవాన్ దాస్, నంది శివకుమార్, కాసిపేట రవి,నాయకులు, వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నితిన్ నబీన్ నాయకత్వంలో పార్టీ దూకుడుగా ఉంటుంది

డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చౌటుప్పల్(ప్రజా గొంతుక) :భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు రూరల్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ చౌటుప్పల్ మున్సిపాలిటీ సమీపం బస్టాండ్ దగ్గర బిజెపి శ్రేణులు జైశ్రీరామ్ నినాదంతో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది. నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ మరింత దూకుడుగా ఉంటుందని రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఉద్ఘాటించారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,భవనం మధుసూదన్ రెడ్డిజిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గొని శంకరయ్య,పోలోజు శ్రీధర్ బాబు,గుజ్జుల సురేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేశం ఆల చిరంజీవి వనం ధనంజయ పకీరు శ్రీనివాస్ రెడ్డి బత్తుల జనార్ధన్ కడవేరు పాండు ఉష్కాగుల నాగరాజు జాల మల్లేశం చేకూరి వెంకటేశం సీనియర్ నాయకులు బూత్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నితిన్ నబీన్ నాయకత్వంలో పార్టీ దూకుడుగా ఉంటుంది



డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చౌటుప్పల్(ప్రజా గొంతుక) :భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు రూరల్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ చౌటుప్పల్ మున్సిపాలిటీ సమీపం బస్టాండ్ దగ్గర బిజెపి శ్రేణులు జైశ్రీరామ్ నినాదంతో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది. నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ మరింత దూకుడుగా ఉంటుందని రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఉద్ఘాటించారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,భవనం మధుసూదన్ రెడ్డిజిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గొని శంకరయ్య,పోలోజు శ్రీధర్ బాబు,గుజ్జుల సురేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేశం ఆల చిరంజీవి వనం ధనంజయ పకీరు శ్రీనివాస్ రెడ్డి బత్తుల జనార్ధన్ కడవేరు పాండు ఉష్కాగుల నాగరాజు జాల మల్లేశం చేకూరి వెంకటేశం సీనియర్ నాయకులు బూత్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను చేయనీయబోమని గ్రామస్తులు అడ్డుకున్నారు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మర్రిగూడ మండలం శివన్న గూడెం ప్రాజెక్టు పనులను చేయనీయబోమని ముప్పు గ్రామాలైన నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, శివన్న గూడెం గ్రామస్తులు మంగళవారం రోజున పనులకు ఆటంకంకలిగించి ఆందోళన చేశారు. ఈ సందర్భముగా గ్రామస్తులు మాట్లాడుతూ మాకు ఎలాంటి సమాచారం తెలియ పరచకుండా తమ గ్రామానికి కాళీ చేయాలని అధికారుల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పనులు ప్రారంభించే ముందు తమకు న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వాందేనని వారు తెలియపరిచారు. ముప్పు ప్రాజెక్టులో ఉన్న తమ ఇండ్లను విడిచి పెట్టాలని వస్తున్న వార్తలుఇప్పటివరకు పునరావాస్తు, పునర్నిర్మానంకు సంబంధించిన ప్యాకేజీ ఆర్ అండ్ ఆర్ కు సంబంధించిన ప్యాకేజీ స్పష్టమైన హామీలు ఇవ్వలేదని గ్రామస్తులు ఆరోపించారు .తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరవించబోమని,, మాకు ప్రత్యామ్నాయంగా నివాసాల ప్లాట్లు కేటాయించి రిజిస్ట్రేషన్ పేపర్స్ వెంటనే అందించాలని ముప్పు గ్రామస్తులు డిమాండ్ చేశారు. నిరాశయులుగా మారుతున్న తమ కుటుంబాల కు ఇండ్ల స్థలాలు ఇచ్చిఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాతల ముత్తాతల నుండి నివసిస్తున్న అటువంటి భూములను కోల్పోతున్నామంటే మేము దుఃఖ సముద్రంలోకి వెళ్ళిపోతున్నట్లు భావిస్తున్నాం . మా సమస్యలను మా పిల్లల బాధలను పట్టించుకోకపోతే ప్రభుత్వంపైపోరాటం మరింత తీవ్రంగా పోరాటం చేస్తూ అవసరమైతే తెలంగాణలో ఉన్న అధికారులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ముప్పు గ్రామస్తులైన ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, హరీష్ ,ఏ షాప్ ,బోయపల్లి రేణుక ,రజిత గ్రామ పెద్దలు గ్రామస్తులు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వీధి వీధినా కాంగ్రెస్ సైన్యం: కేఎల్ఆర్

త్వరలో 24 అనుబంధ సంఘాలకు కమిటీలుకార్యకర్తలు రాజకీయంగా ఎదగాలి: కిచ్చెన్న (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల నాయకులతో లక్ష్మారెడ్డికాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను త్వరలోనే పూర్తి చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కో ఆర్డినేటర్స్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.పార్టీకి సేవ చేసిన నాయకులకు త్వరలో మండల, జిల్లా,రాష్ట్ర, నామినేటెడ్ పదవులు ఇస్తామని కిచ్చెన్నగారు చెప్పారు. ఎస్సీ , ఎస్టి , బీసీ, మైనార్టీ వర్గాలకు వచ్చే జిహెచ్ఎంసి/ ఎంపీటీసీ/ జడ్పీటీసీ ఎన్నికల్లో రాజకీయ అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని... అందుకు సిద్దం కావాలని లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం నాయకులు, మార్కెట్ కమిటీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి : శ్రీరాములు అందెల



ముఖ్య నాయకుల సమావేశంలో దిశానిర్దేశం చేసిన జిల్లా ఎన్నికల కన్వీనర్, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శ్రీరాములు అందెల(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:) మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్ లో గల బడంగ్‌పేట్, నాదర్గుల్, బాలాపూర్ డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, బీజేపీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరవేయాలని తెలిపారు. గత పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడుతూ....పార్టీకి బలంగా నిలవాలని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు, కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల

గండీడ్ జనవరి 20 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్. చేతుల మీదుగా టీ ఎస్ యు టి ఎఫ్ నూతన క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది. వందనీయ ఈ కార్యక్రమంలో. స్థానిక మండల గౌరవ అధ్యక్షులు సేవియా,అధ్యక్షులు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,ఉపాధ్యక్షులు ఎ.గోవిందు, కోశాధికారి కె.వెంకటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# మహిళా సహాయక సంఘాలకు చీరల పంపిణీ.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణంలోని కళ్యాణి గార్డెన్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళా భయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరు నెలల క్రితం ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా అందరూ లబ్ధి పొందుతున్నారని ఆమె అన్నారు. వడ్డీ లేని రుణాలు పట్టణాల్లో 1058 మంది స్వయం సహాయక సంఘాలకు 3 కోట్ల 74 లక్షలు సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం జరిగిందన్నారు. అనంతరం పట్టణ పేదరిక నిర్మూలన మెహ్మా పట్టణంలోని 49 స్వయం సహాయక సంఘాలకు 10,05,977 రూపాయల చెక్కులు పంపిణీ చేసామని తెలిపారు. ఇందిరా మహిళ శక్తి పథకం కింద ఇదివరకే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




# బోనకల్ ప్రాథమికపాఠశాలలోసీఎం కప్ క్రీడలను ఘనంగాప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి

ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ , జనవరి 20 :: బోనకల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సీఎం కప్ క్రీడలను సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడలను ప్రారంభించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ మరియు పోటీ స్ఫూర్తి పెరుగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు క్రీడల్లో రాణించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ తరపున క్రీడలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కోళ్ల రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సభ్యులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.



# కేంద్రబలగాల్లోఉద్యోగాలుసాధించిన యువతకు జిల్లా కలెక్టర్ అభినందనలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కేంద్ర బలగాలలో ఉద్యోగాలు సాధించిన యువతకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కేంద్ర బలగాల్లో ఎంపికైన యువకులను కలెక్టర్ కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పరీక్షల కోసం నిర్వహించిన మూడు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులు కఠిన శ్రమతో మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. శిక్షణ పొందిన దాసం శ్యామ్, బి. ప్రశాంత్‌లు సీఐఎస్ఎఫ్‌లో, రావవవేని స్వప్న బీఎస్ఎఫ్ కేంద్ర బలగాల్లో కానిస్టేబుల్‌గా ఉద్యోగాలు సాధించడం జిల్లా యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యమేనని కలెక్టర్ సూచించారు. భవిష్యత్తులో కూడా మరింత అంకితభావంతో పనిచేసి దేశ సేవలో విశిష్ట సేవలు అందించాలని ఎంపికైన యువతకు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు అందజేత...

ప్రజా గొంతుక న్యూస్ (తాండూర్)... మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని కాసిపేట గ్రామానికి చెందిన చీర్ల లస్మయ్య కు 21000, గొర్లపల్లి కృష్ణ కు 36000 లు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాసిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎం. వనజ స్థానిక నాయకులతో కలిసి బా ధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదలకు సీఎంఆర్ ఎఫ్ ఒక వరం లాంటిదని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఎం. గోవర్ధన్,కొండు రమేష్, నాయకులు రుకుం సంతోష్, బోయిని కిరణ్, గ్రామస్థులు చీర్ల మల్లేష్,గొర్లపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం21
జనవరి2026

# గత,ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను దగా చేసింది: కప్పాటి పాండురంగారెడ్డి

?ఉద్యమకారుల సమస్యలపై కవితక్కకు అధ్యయన నివేదిక అందజేత (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ...ఉద్యమకారుల సంక్షేమం కోసం కవితక్క చేస్తున్న పోరాటానికి ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు.తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల స్థితిగతులు, ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, అలాగే ఉద్యమ సమయంలోనూ, ప్రస్తుతం వారు అనుభవిస్తున్న కష్టనష్టాలపై 'తెలంగాణ జాగృతి ఉద్యమకారుల సంక్షేమ కమిటీ' గత పది రోజులుగా విస్తృత అధ్యయనం చేసింది. ఈ అధ్యయనంలో రూపొందించిన సమగ్ర నివేదికను సోమవారం హైదరాబాద్?లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కి, స్టీరింగ్ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యయన కమిటీ సభ్యులు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ములుగు జిల్లా అధ్యక్షుడు నంగావత్ రాజేష్, శీలం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారులపై ప్రభావం చూపుతున్న సామాజిక, ఆర్థికపరమైన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలను ఈ అధ్యయన నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నిరంతరం పోరాటం చేస్తున్నారని గుర్తుచేశారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గతంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చకుండా వారిని దగా చేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం కవితక్క చేపట్టే పోరాటానికి రాష్ట్రంలోని ఉద్యమకారులు, ఉద్యమ సంఘాలు సంపూర్ణ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.కప్పాటి పాండురంగారెడ్డితెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



## ఆలస్య రుసుముతో పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలి..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జనవరి 27 లోపు ఆలస్య రుసుముతో పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి--2026లో నిర్వహించనున్న పదవ తరగతి, ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్ మరియు ఫెయిల్ అయిన అభ్యర్థులు పరీక్ష ఫీజును ఆలస్య రుసుము రూ.1000/-తో కలిపి జనవరి 27 వరకు మాత్రమే చెల్లించే అవకాశం ఉందన్నారు. నిర్ణీత గడువు ముగిసిన అనంతరం ఫీజులు స్వీకరించబోమని స్పష్టం చేశారు.మార్చి--2026లో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నమోదు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు అర్హులని పేర్కొన్నారు. అందువల్ల పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కావాలనుకునే ఫెయిల్ అయిన అభ్యర్థులు, రెగ్యులర్ స్ట్రీమ్ అభ్యర్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిబంధనల ప్రకారం అవసరమైన రుసుము చెల్లించి మార్చిలో జరిగే పరీక్షలకు హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పరీక్ష ఫీజుల చెల్లింపులో నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## జిల్లాలో జాబ్ మేళా -- 67 ఉద్యోగాల భర్తీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకల్ల వీరేశంజిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 23 (శుక్రవారం) రోజున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళా నూతన కలెక్టర్ భవన సముదాయం, పెద్దపల్లి, మొదటి అంతస్థులోని రూమ్ నెంబర్.233 -- జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో మొత్తం 67 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వాటిలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ -- 60, ఫీల్డ్ డెవలప్?మెంట్ ఆఫీసర్స్ -- 4, హెచ్?ఆర్ -- 2, ఆఫీస్ బాయ్ -- 1 పోస్టులు ఉన్నాయని వివరించారు.విద్యార్హతలుగా సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్మీడియట్ / డిగ్రీ / డిప్లమా, ఫీల్డ్ డెవలప్?మెంట్ ఆఫీసర్ పోస్టులకు అగ్రికల్చర్ బీఎస్సీ, హెచ్?ఆర్ పోస్టులకు ఎంబీఏ, ఆఫీస్ బాయ్ పోస్టులకు పదవ తరగతి అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో జనవరి 23న ఉదయం 11 గంటలకు హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ తెలిపారు.



CHINTHAKUNATA SAI KUMAR SINGIDI SHANKARAIAH KADAKUNTLA JAGADESHWAR

## ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకర్, కోశాధికారిగా కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా యాచమనేని కిరణ్ బాబు, సింగని శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శిగా తిరుమల శంకర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎద్దండి ముత్యం రాజు రెడ్డి కార్యవర్గ సభ్యులుగా గంగాధరి సురేష్, కళ్ళెం శ్రీనివాస్, ఎద్దండి జితేందర్ రెడ్డి, తీగుళ్ళ గోపాల్ రెడ్డి, కనికరపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, పర్యవేక్షకులుగా గుర్రాల వేణు, పటేల్ నరేందర్, నాగమల్ల శ్రీకర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## జాగో భాగ్యనగరో ఛలో బాలాపూర్

హిందువుల శక్తి ప్రదర్శనను చూపి ధర్మ రక్షణ సభను విజయవంతం చేద్దాం శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో. శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ..భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలాపూర్?లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో మండల బిజెపి అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్?చార్జ్ అందెల శ్రీరాములు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మండల నాయకులకు కరపత్రాలు అందజేసి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందువును జాగృతపరచి శనివారం నాడు జరగబోయే ధర్మరక్షణ సభకు వచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి , జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్ , మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, మాజీ అధ్యక్షులు మాధవచారి, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, వివిధ క్షేత్రాల నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నాగర్?కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో చెంచుపెంటల అభివృద్ధి కోసం రాష్ట్ర గవర్నర్ విడుదల చేసిన నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్రతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు కేవలం 60 శాతం మాత్రమే పనులు పూర్తి కావడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తిచేయకపోతే సంబంధిత శాఖలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వం చెంచుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. చెంచుపెంటలలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించాలని, త్రాగునీటి సమస్య పూర్తిగా నివారించేలా మంచినీటి బావులు వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే చెంచు యువతకు స్కిల్ డెవలప్?మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, వారికి వృత్తి నైపుణ్యాలు పెంపొందించి ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, ఐటిడిఏ మేనేజర్ జాఫర్, మిషన్ భగీరథ ఈఈ, వార్డెన్ రాములు నాయక్, మన్ననూర్ ఉపాధ్యాయులు ఎం. రాజేష్ నాయక్, మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వఆసుపత్రులపైప్రజల్లోనమ్మకం పెంచాలి: జిల్లా కలెక్టర్కోయశ్రీహర్ష







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంగోదావరిఖని జనరల్ ఆసుపత్రి పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్?లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించేలా వైద్యులు, సిబ్బంది పనితీరు ఉండాలని సూచించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో డ్యూటీ సమయాల్లో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని ఫీడ్?బ్యాక్ వస్తోందని పేర్కొంటూ, ప్రతి విభాగంలో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరై ఓపీ సమయాల్లో పూర్తిస్థాయిలో రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు.ఏ విభాగంలో ఔట్?పేషెంట్ సేవలు తగ్గుతున్నాయో నిరంతరం సమీక్ష చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగ్గా ఉంటాయనే నమ్మకం ప్రజల్లో కలగాలని అన్నారు. సిబ్బంది, వైద్యుల సెలవులు క్రమబద్ధంగా వినియోగించుకోవాలని, ఒకేసారి అందరికీ సెలవులు మంజూరు చేయవద్దని స్పష్టం చేశారు. నర్సింగ్, పారా మెడికల్, సెక్యూరిటీ సిబ్బంది రోగులు, వారి సహాయకులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సిబ్బంది ప్రవర్తనపై రెగ్యులర్ ఫాలోఅప్ ఉండాలని సూచించారు.డీఎంహెచ్?ఓతో సమన్వయం చేసుకొని ఆశా కార్యకర్తల ద్వారా ఓపీ సేవలు పెంచాలని, ఆసుపత్రిలో మందుల కొరతకు ఆస్కారం లేకుండా చూడాలని అన్నారు. అవసరమైన అదనపు మందుల ప్రతిపాదనలు పంపితే కలెక్టరేట్ నుంచి సరఫరా చేస్తామని తెలిపారు. ఆసుపత్రి వద్దే వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చుకోవాలని, జీజీహెచ్ సిబ్బంది హాజరు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ, గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్, ఆరచవతీతీచంఒ కృప బాయ్, డాక్టర్లు రాజు, అరుణ తదితర అధికారులు పాల్గొన్నారు.




## పోరు దీక్షలో పాల్గొన్న అభ్యుదయ చిరంజీవి

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి 20)సూర్యాపేట: తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో జరిగిన పోరు దీక్షలో సూర్యాపేట జిల్లాకు చెందిన కవి గాయకులు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అభ్యుదయ చిరంజీవి దీక్షలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల సాధన లక్ష్యంగా నిజమైన ఉద్యమ కళాకారులకు కొలువులు వచ్చేంతవరకు ఈ ఉద్యమాలు ఆగబోవని తెలిపారు. కళాకారులు చేస్తున్న దీక్షకు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం ముఖ్య నేత ఆర్ కృష్ణయ్య, విమలక్క, దరువు అంజన్న, ఏపూరి సోమన్న, దరువు ఎల్లన్న, తాడోజు వాణి, శ్రీకాంత్ రాజు, మురళి, మధు, పాల్గొని మద్దతు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు కచ్చితంగా ఉద్యోగాలు ఇవ్వాలని లేనియెడల కళాకారులకు మద్దతుగా ఉద్యమించడానికి వెనుకడుగు వేసేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనువోజు వెంకటేశం నకిరేకంటి కిరణ్ కుమార్ ప్రవీణ్ యాదగిరి సలీం కుమార్ హైమద్ కవిత శారద పుష్పలత నర్మద 33 జిల్లాల నుండి 1000 మంది కళాకారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి కేసముద్రం ఎస్ఐ కే.క్రాంతికిరణ్

అలైవ్ అరైవ్ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు అవగాహనరోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం ప్రజాగొంతుక/ కేసముద్రం/ జనవరి /20 జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు కేసముద్రం ఎస్ఐ కే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పూలే సెంటర్‌లో అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా అలైవ్ అరైవ్ కార్యక్రమంపై కేసముద్రం పోలీసులు రూపొందించిన ఆటో స్టిక్కర్లను ఎస్ఐ కే. క్రాంతికిరణ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు.అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని, పరిమితికి మించి వేగంతో వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే అలైవ్ అరైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వార్తా జర్నలిస్టు ఎసళ్ల సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## పబ్బు బిక్షపతి కుటుంబానికి శివకుమార్ గౌడ్ ఆర్థిక సహాయం

చౌటుప్పల్ (ప్రజా గొంతుక):చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన పబ్బు బిక్షపతి వారం రోజుల క్రితం మరణించారు.వారి కుటుంబాన్ని బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు చౌట శివకుమార్ గౌడ్ పరామర్శించి తన వంతు సహాయంగా వారి కుటుంబానికి 20వేలు రూ,, అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చౌట వేణు గోపాల్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు పబ్బతి వెంకటేష్ గౌడ్, బిజెపి గ్రామశాఖ 5వ బూతు అధ్యక్షుడు చౌట సంపత్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్, గణేష్ , నిమ్మల వెంకటేష్ గౌడ్ ,చంద్రశేఖర్ , సాయి,వికాస్ , జంగయ్య వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ



ముత్యాల నాగరాజు మండల వ్యవసాయ అధికారి చౌటుప్పల్

చౌటుప్పల్(ప్రజా గొంతుక):వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా చౌటుప్పల్ మండలశీ లోనీ రైతులకు రాయితీ పై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమము శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ దామెర (గుడిమల్కాపూర్ )నందు రేపు ఉదయం 10:30 నిమిషాలకి జరుపబడుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య విచ్చేయుచున్నారు.కావున ప్రజాప్రతినిధులు,అధికారులు మరియు రైతులు ఈ కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగరని చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలియజేశారు.

# జలసాధన కమిటీ సమావేశం.



గార్ల బయ్యారం ప్రజాగొంతిక ప్రతినిధి జనవరి 20 గార్ల. మున్నేరు ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి జీవో ప్రకటించినప్పుడు మాత్రమే ఆయన మాటకు సార్థకత ఉంటుంది.మున్నేరు జలసాధన కమిటీ కన్వీనర్ గంగావతి లక్ష్మణ్ నాయక్ జడ సత్యనారాయణ కందునూరి శ్రీనివాస్ అన్నారు. జనవరి.20. 2026 గార్ల టిఆర్ఎస్ కార్యాలయంలో కత్తి సత్యం అధ్యక్షతన జలసాధన కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు ప్రసంగిస్తూ మున్నేరు ప్రాజెక్టు ద్వారా మూడు మండలాలకు నీళ్లు ఇస్తామని ఎదులాపురం వద్ద ఆన్లైన్ మీటింగులో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారని దానికి ఎలాంటి ప్రయోజనం లేదని ఏ మండలాలు అనేటటువంటిది కూడా పేర్కొన లేదని జీవో ని ప్రకటించినప్పుడు మాత్రమే దానికి విలువ ఉంటుందని అన్నారు అనేక జీవోలను తుంగలో తొక్కినటువంటి పాలకులు నేడు ఇలాంటి అవాస్తవాల ప్రకటనలు చేస్తే రైతాంగం ప్రజలు ప్రజాప్రతినిధులు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. 50 సంవత్సరాలుగా ఆరు మండలాలకు 35వేల ఎకరాలకు సాగునీరు తాగునీరు కావాలని అనేక పోరాటాలు చేసిన పెడచెవునబెట్టినటువంటి ప్రభుత్వం ఏ రైతులు కోరకుండానే ఏ ప్రజలు పాలకుల దృష్టికి తీసుకురాకుండానే మున్నేరు టు పాలేరు వారికి కాలువని తీసుకుపోయి పాలేరులో కలపటం అంటే దీనిలో ఏమి ప్రయోజనాలు ఉన్నాయని ప్రశ్నించారు. మంత్రులు తమ స్వార్థ ప్రయోజనాలు తమ పదవి కాంక్ష కొరకు పాకులాడటం తప్ప రైతాంగ ప్రయోజనాలు ఏ మాత్రం లేవని అన్నారు. రైతుల ఓట్లతో గద్దెనెక్కినటువంటి ప్రభువులు రైతులతోని చర్చించకుండా వన్ ఆఫ్ సెవెంటీ యాక్ట్ ఉన్నటువంటి ఏరియాలో పీసా చట్టం5వ షెడ్యూల్ ఉన్నటువంటి ప్రాంతంలో ఎలా నీళ్లు తీసుకుపోతారు. గిరిజన ప్రాంతంలో గ్రామసభలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించాలి ప్రజలు దానిలో తీర్మానం చేయాలి కానీ అలాంటి తీర్మానాలు చేయకుండా రెవిన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు పట్టి పట్టనట్టుగా ఉండి సడన్ గా రైతులు కూలీలు పనుల్లో నిమగ్నమై ఉన్నప్పుడు సర్వేకు పోవటం ఏమిటి అనేటటువంటిది ప్రశ్నించారు. మన ప్రాంతం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎన్నికల కంటే ముందు అనేక మాటలు చెప్పాడని పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేస్తానని రైతుల భూములకి నీరు అందించే మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేస్తానని అనేక వాగ్దానాలు చేసినటువంటి ఎమ్మెల్యే కనకయ్య ఈ రోజున నిమ్మకి నేరెత్తినట్టుగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు. రైతాంగ ప్రయోజనాల కోసం ప్రజల ప్రయోజనాల కోసం మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేస్తే గార్ల తదితర మండలాలు సశ్యాంమలం అవుతాయని కాలుకు బలపం కట్టుకొని అహర్నిశలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల వద్దకు తిరుగుతున్న మున్నేరు జలసాధన కమిటీ నాయకులను దళారులని రైతాంగానికి మాయమాటలు చెబుతున్నారని వాళ్ళని నమ్మవద్దని చెప్పే నాయకులకు కనీస జ్ఞానం లేదని ఇట్లాంటి మాటలు విడనాడకుంటే రైతులు కూలీలు సరైన సమయంలో సరైన జవాబు ఇస్తారని నాయకులు అన్నారు.మూడు మండలాలు కాదు మున్నేరు ప్రాజెక్టు 10 76 జీవో నెంబర్ ప్రకారం నిర్మాణం చేయాలి. మూడు మండలాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు దానిలో కూడా స్పష్టత లేదు జీవోని ప్రకటించాలి. ఆ మూడు మండలాపేర్లు లేవు.మరోసారి ప్రకటించాలని వక్తలు అన్నారు. ఈ సమావేశంలో విశ్వ జంపాల శీలంశెట్టి రమేష్ విమల్ కుమార్ జైన్ సక్రు పానుగంటిరాధాకృష్ణ అజ్మీర వెంకన్న షపి మురళి తారక్ జంపాల వెంకన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉండాలి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి పూర్తి సంసిద్ధతతో ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ వరకు అన్ని దశలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రతా సిబ్బందిని నియమించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించి, బయట సీసీ కెమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సామాజిక వ్యతిరేక శక్తులపై బైండోవర్ చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట్ల ప్రచార పర్యవేక్షణ, పోలింగ్, కౌంటింగ్ సమయంలో డ్రోన్ల వినియోగం చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణకు మాస్టర్ ట్రైనర్లు జిల్లాకు రానున్నారని, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో 3 మున్సిపాలిటీలు, 1 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితా ప్రచురణ పూర్తయ్యిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతుల వివరాలను టీపోల్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరాల ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాలుగు పట్టణాలకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని, బ్యాలెట్ పత్రాల ముద్రణ కోసం ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తయిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టలపై సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటు భద్రతా బలోపేతం





వెంకటాపురం, జనవరి20 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగుజిల్లా, వెంకటాపురం పోలీస్ సర్కిల్ పరిధిలోని వాజేడు మండలం మురుమూరు పంచాయతీ పరిధి, తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దులో ఉన్న కర్రె గుట్టలపై మంగళవారం కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో బేస్ క్యాంప్ను ఏర్పాటు చేయగా సిఆర్పిఎఫ్ దక్షిణ విభాగం ఐజి టి విక్రమ్ ప్రారంభిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మురుమూరు నుంచి పామునూరు గుట్టల వరకు రహదారి నిర్మాణం చేపట్టి, 20 కుటుంబాలకు పైగా నివసిస్తున్న పామునూరు గ్రామ సమీపంలో క్యాంప్ను నెలకొల్పారు. మావోయిస్టులు రక్షిత ప్రాంతంగా భావిస్తూ తలదాచుకునే కర్రెగుట్టలలో వారి కార్యకలాపాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ఈ క్యాంప్ ఉపయో గపడుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పామునూరు గిరిజనులకు దుస్తులు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేయ గా క్యాంప్ ప్రారంభం నేపథ్యంలో ప్రాంతంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రేంజ్ డీఐజీ ఎస్టెచ్. అనిల్ మింజ్, 39 బెలాటియన్ కమాండెంట్ ప్రశాంత్ శ్రీ వాత్సవ, ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎఫ్వో రాహుల్ కిషన్ జాదవ్, ఏఎస్పీ మనన్ భట్, 89బెటాలియన్ కమాండెంట్ ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికలలో టిడిపి,జనసేన,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు కలిసి పోటీ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ మున్సిపాలిటీకి త్వరలో జరగబోయే ఎన్నికలలో కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు టిడిపి,జనసేన,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ హుజూర్ నగర్ కూటమి నేతలు ప్రకటించారు.మంగళవారం తెలుగుదేశం, జనసేన , ఫార్వర్డ్ బ్లాక్ ముఖ్య నాయకుల సమావేశం పట్టణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకుల నుంచి అభిప్రాయాలు సేకరించారు.పట్టణంలోని అన్ని వార్డులలో పోటీ చేసే అభ్యర్థుల అభిప్రాయాలు తెలుసుకునేందుకుగాను త్వరలో పెద్ద ఎత్తున కూటమి నేతలతో కలిసి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ , శీతల రోషపతి,జనసేన పార్టీ నాయకులు గాదనబోయిన సైదులు, షేకు హాసన్ మియా,ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు పాలకూరి బాబు,టిడిపి నాయకులు చల్లా వంశీ, తమ్మిశెట్టి రాములు,వల్లపు దాసు కోటయ్య, గుండెబోయిన వెంకన్న యాదవ్, ఉదాదారి వెంకయ్య,జనసేన నాయకులు గుణగంటి నాగరాజు గౌడు , శీలం నాగరాజు,అల్లావుద్దీన్,రెంటల్ పవన్,లచ్చ మల్ల రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం21
జనవరి2026



# కరాటేపోటీలలోవిజయంసాధించిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్.

ప్రజా గొంతుక (జనవరి 20) కాల్వ శ్రీరాంపూర్ : మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హనుమకొండ గిరిజన భవన్ లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో పాల్గొని, విజేతలుగా గెలిచి,మెడల్స్ సాధించిన విద్యార్థులు కొండిల్ల మహాలక్ష్మి, ఆదిత్య, నల్లకుంండిల్ల మనోజుల, ఈరవేణ హరీష్, గోల్డ్ మెడల్ సాధించగా, విజయం సాధించిన విద్యార్థులను లక్ష్మీ పురం సర్పంచ్ మేకల సర్పంచ్ లావణ్య జనార్దన్ రెడ్డి, పెద్దంపేట సర్పంచ్ దాసరి సునీత స్వామి, విద్యార్థులను శాలువాతో సన్మానించారు. విద్యార్థులు జాతీయస్థాయిలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. కరాటే మాస్టర్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కొండిల్ల సదానందం ను, సర్పంచ్లు విద్యార్థులు ఇరువురు కలిసి వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిల్ తిరుపతి, వార్డు సభ్యులు నల్లకొండిల్ల సుజాత స్వామి, పంచిక రజిత మల్లేష్, బోయిని చందర్, పూల ఐలయ్య, అశోక్, ఉమ్మిరెడ్డి చంద్రకళ సమ్మిరెడ్డి, అలాగే గ్రామ ప్రజలు లక్ష్మయ్య, రాయ మల్లు,వీరేశం, గురజాల గణపతిరెడ్డి,చేరలు,విజయ్, రమేష్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 31లోపు దివ్యాంగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జనవరి 20 నుంచి జనవరి 31 వరకు దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్?లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో ఆధునీకరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయక ఉపకరణాలను ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణా వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాద్ ద్వారా బ్యాటరీ వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, ల్యాప్?టాప్స్, ట్యాబ్ మొబైల్స్, బిజినెస్ బ్యాటరీలు వంటి ఉపకరణాలను అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా పంపిణీ చేయడానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.పెద్దపల్లి జిల్లా పరిధిలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ట్ట్రజూం:్ఘ/ంశీఎఎం.ఎన్ట్రస్త్ర.ట్ర్రశీజ.అఅ వెబ్?సైట్?లో జనవరి 31లోపు అన్ని అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు




# విద్యార్థుల చేత మాక్ పార్లమెంట్..




తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక న్యూస్ మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ తరిగొప్పుల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పాలెపు విజయ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ నిర్వహించారు ఇందులో స్పీకర్ గా ఆవుల కావేరి ప్రధానమంత్రిగా సుంకరి అర్జున్ ఆర్థిక శాఖ మంత్రిగా కర్ణ కంటి సహస్ర ప్రతిపక్ష నాయకులుగా పబ్బోజు రంజిత్ కుమార్ , ఇరుమళ్ళ ప్రణయ్ మిగతా విద్యార్థులు మంత్రులుగా ప్రతిపక్ష నాయకులుగా వ్యవహరించారు పార్లమెంటులో జరిగే ప్రశ్నోత్తర కార్యక్రమం ప్రధాని ప్రసంగం ఆర్థిక మంత్రి నివేదిక వంటి కార్యక్రమాలను విద్యార్థులు చాలా చక్కగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమారస్వామి ,యూసఫ్ పద్మ ,అమర్నాథ్ సుమలత తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 2 0 రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సై సాయి కుమార్ అన్నారు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించి రహదారి భద్రత పై అవగాహన కల్పించారు అరైవ్ అలైవ్ పై ముద్రించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ చర్యలని వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తీవ్ర ప్రాణ నష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయన్నారు అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు.ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతీ పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ వెంకట్ రెడ్డి పత్రికా విలేకరులు సోమయ్య వెంకటేశ్వర్లు శంకర్ రాము కృష్ణ సతీష్ శాంతి కుమార్ జానీ శ్రీకాంత్ బుడాన్ తదితరులు పాల్గొన్నారు




# మామిడాల కల్పన కుటుంబానికి ప్రభుత్వం పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి.

టీఎస్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్, సోమయ్య ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 20)సూర్యాపేట మ: ఇటీవల అర్వపల్లి మండల కేంద్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన తుంగతుర్తి స్పెషల్ ఆఫీసర్ మామిడాల కల్పన కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్, సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్యభవన్ సెంటర్లో టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రాములు తో కలిసి మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయులు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా అతి తక్కువ వేతనాలతో కేజీబీవీ పాఠశాలల్లోని బాలికలకు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన చేస్తున్నారని తెలియజేశారు. వారికి ఎలాంటి సెలవులు గాని, ఆర్థిక భద్రత లేదని తెలిపారు .ఇప్పటికైనా ప్రభుత్వం కేజీబీవీలలో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ మినిమం బేసిక్ పే అమలు చేయాలని మరియు ఎవరైనా సిబ్బంది మరణించినట్లయితే 10 లక్షల ఎక్స్గ్రేషియా తమ కుటుంబానికి చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె, అరుణ భారతి, జిల్లా కోశాధికారి జి, వెంకటయ్య, జిల్లా కార్యదర్శిలు వెలుగు రమేష్, బి, ఆడం, సిహెచ్ రమేష్, డి, లాలు, డి, శ్రీనివాస చారి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ డి, నారాయణమ్మ, ఆసియా, జబీన్, సరస్వతి, నాగరాణి, మాధవి, ప్రసన్న, శైలజ, తేజశ్రీ, హరిత, నాగలక్ష్మి, కేజీబీవీ ఉపాధ్యాయులు టి ఎస్ యుటిఎఫ్ వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేత

వలిగొండ జనవరి20 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ మండలం పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన పల్లెర్ల మహేష్ కుమారుడు పల్లెర్ల యశ్వంత్ (9) గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ మంగళవారం రోజున మరణించడం జరిగింది. వీరి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన నాగిల్ల కృష్ణమూర్తి 10,000 రూపాయలను, నక్కల మాధవరెడ్డి 5,000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్క దామోదర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్, బుగ్గ మనోజ్, సంఘపాక మధు, బుగ్గ మల్లయ్య, పల్లెర్ల హరీష్, వేముల అశోక్, పల్లెర్ల యాదగిరి, సంఘ పాక రవి, వేముల రామోజీ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా గొంతుక దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన సీఐ రంజిత్ రావు,ఎస్సై పరమేశ్వర్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(జనవరి20) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల పోలీస్ స్టేషన్ లో సిఐ రంజిత్ రావు,ఎసచవతీతీచ పరమేశ్వర్ ల ఆధ్వర్యంలో ప్రజా గొంతుక తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు ప్రజా గొంతుక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన అనంతరం జర్నలిస్టులు మరియు పోలీసులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు ఈ సందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు ఎవరికి భయపడకుండా నిర్భయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రికా రంగంలో నూతన ఒరవడితో అనధికాలంలోనే విశ్వసనీయమైన సమాచారాన్ని అందిస్తున్న ప్రజా గొంతుక దినపత్రిక యజమాన్యానికి, ప్రజా గొంతుక జర్నలిస్టు తుడుం రాజుకు శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు న్యూస్10 రిపోర్టర్ తుడుం క్రాంతికుమార్, ఆంధ్రప్రభ రిపోర్టర్ శ్రీధర్, వార్త రిపోర్టర్ కొమ్ముల సతీష్, ప్రజా దర్బార్ రిపోర్టర్ కార్తీక్,బిఆరచవతీతీచస్ సీనియర్ నాయకులు పెండేల కిరణ్, పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 23న ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజనవరి 23న కరీంనగర్?లో 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలు మరియు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ ప్రాంతానికి విస్తరించామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం జనవరి 23, 2026న ఉదయం 10 గంటలకు కరీంనగర్ ఐటీ టవర్లో నిర్వహించనున్నారు. పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, భూపాలపల్లి, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల నుంచి వచ్చే ఆవిష్కర్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, ఔత్సాహిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.'ఇన్నోవేషన్ పంచాయత్' అనేది ఆవిష్కర్తలు మరియు వారికి అవసరమైన మెంటారింగ్, వనరుల మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించే ప్రత్యేక వేదికగా రూపొందించబడిందని కలెక్టర్ వివరించారు. తమ ఆలోచన, ఆవిష్కరణ లేదా వ్యాపార ప్రయాణంపై సందేహాలు ఉన్న వారు రాష్ట్రంలోని అనుభవజ్ఞులైన నిపుణుల నుంచి వ్యక్తిగత మార్గదర్శకత్వం, సలహాలు పొందేందుకు ఇది మంచి అవకాశమన్నారు.రాజధాని వెలుపల ఉన్న ఆవిష్కర్తలకు సమానంగా వనరులు అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని, ఇందులో పాల్గొనేవారు నిపుణులతో నేరుగా చర్చించి వ్యాపార లేదా సాంకేతిక సవాళ్లకు అక్కడికక్కడే పరిష్కార సూచనలు పొందవచ్చని తెలిపారు. ఆలోచన ధ్రువీకరణ, నమూనా అభివృద్ధి, వ్యాపార విస్తరణ, ప్రభుత్వ పథకాలు, ఇంక్యుబేషన్ సహాయం వంటి అంశాలపై నేరుగా కనెక్షన్లు లభిస్తాయని చెప్పారు.అంకురాలకు మద్దతుగా సమ్మిళిత వాతావరణాన్ని నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొంటూ, కరీంనగర్ మరియు చుట్టుపక్కల జిల్లాల ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





ప్రజాగొంతుక న్యూస్ మల్దకల్ మల్దకల్ మండలం నాగర్ దొడ్డి గ్రామంలో ఏడు సంవత్సరాల క్రితం ఈతకు వెళ్లి రిజర్వాయర్ లో మునిగిపోయి మరణించిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు, మరో ఇద్దరు ఆడపిల్లలు నీట మునిగి చనిపోయారు. గ్రామానికి చెందిన కుమ్మరి ఎల్లప్ప ముగ్గురు కూతుళ్ళు, కుమ్మరి కృష్ణ కుమ్మరి వెంకటేష్ కూతుళ్లు 2019 సంవత్సరం ఏప్రిల్ 8వ తేదీ స్థానిక రిజర్వాయర్లో ఈతకు వెళ్లి ఈతరాక గల్లంతై మరణించారు. ఈ సంఘటనలో బాధిత కుటుంబాలను ఆదుకోవాలని గతంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఆర్థిక సహాయం అందించాలని తెలుపగా ప్రభుత్వం మంగళవారం ఒక్కొక్క బాలికకు రూ.2లక్షలు చొప్పున రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ చేతులమీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. కాగా ఏడేళ్ల తర్వాత తమకు చెక్కులు రావడానికి ప్రస్తుత సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సత్యన్న ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా వారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## అక్రమంగా అడ్మిషన్లను నడుపుతున్న స్కూల్ సంస్థలపైచర్యలుతీసుకోవాలి



ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్(ప్రజా గొంతుక): చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్ ,తిగుళ్ళ శ్రీనివాస్ మంగళవారం నాడు చౌటుప్పల్ ఇంచార్జ్ ఎంఈవో కు వినతి పత్రం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షు కార్యదర్శిలు దాసరి ప్రకాష్, తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఇప్పటికే పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ విద్యార్థుల నుండి వేల రూపాయలను వస్తువులు చేస్తూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులే ప్రధాన ఎజెండగా నడిపిస్తున్న ప్రవేట్ విద్యాసంస్థల యజమాన్యాలు 2025 26 విద్యా సంవత్సరం పూర్తి కాకముందుకే విద్యార్థుల నుండి ఉచిత అడ్మిషన్ పేరుతో అడ్మిషన్లు ప్రారంభించారని ఇలా చేయడం వల్ల విద్యార్థుల నుండి ముందే సంబంధిత పత్రాలను తీసుకొని తరువాత విద్య సంస్థ యొక్క ప్రవర్తన నచ్చకపోవడం వల్ల వేరే విద్యాసంస్థలోకి వెళ్లడం కోసం ప్రయత్నిస్తే వారిని నానారకాలుగా ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది కావున విద్యా సంవత్సరం పూర్తికాకముందే విద్యార్థుల నుండి ఉచిత అడ్మిషన్లను తీసుకుంటున్న విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ పక్షాన తమరిని కోరుతున్నాము లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి -- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్?లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ స్పీడ్ బ్రేకర్లు, రోడ్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్లపై పశువులు విడిచిపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుని రూ.10 వేల జరిమానా విధించి పశువులను గోశాలలకు తరలించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై ఆర్టీసీ బస్సులు నిర్దేశిత బస్ స్టాపుల వద్ద మాత్రమే ఆగేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణకు మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం పెంచాలని తెలిపారు. కేజీ వీల్స్?తో ప్రయాణించే ట్రాక్టర్లు, వాహనాలపై భారీ జరిమానాలు విధించి, నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేయాలని చెప్పారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్, అతివేగం వంటి చర్యలు నేరమని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని ఆదేశించారు.ప్రమాదం జరిగినప్పుడు 108 అంబులెన్సులు వేగంగా చేరుకునేలా మ్యాపింగ్ చేయాలని, ప్రభుత్వ--ప్రైవేట్ ఆసుపత్రులు గత ఆరు నెలల ప్రమాదాల వివరాలపై నివేదిక ఇవ్వాలని తెలిపారు. హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు పరిహారం త్వరగా అందేలా ప్రతిపాదనలు పంపాలని, ఆయుష్మాన్--ఆరోగ్యశ్రీ పథకాల కింద లక్షా యాభై వేల వరకు వైద్య ఖర్చులు నేరుగా చెల్లించవచ్చని స్పష్టం చేశారు. సమ్మక్క--సారలమ్మ జాతర నేపథ్యంలో ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి, ఆర్ అండ్ బి ఈఈ, మున్సిపల్ కమిషనర్లు, ట్రాఫిక్ సీఐలు, ఎసచవతీతీచలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితేకఠిన చర్యలు తప్పవు ఎస్సై దీకొండరమేష్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పోత్కపల్లి గ్రామంలో “ఎర్రివే అలివేలు ” రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏంటి డ్రంక్ డ్రైవ్ కాంపెయిన్ అట్ హాట్స్పాట్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను విషాదంలోకి నెట్టుతున్నాయని అన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం చట్ట విరుద్ధమే కాకుండా, డ్రైవర్‌తో పాటు రహదారిపై ఉన్న ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదమని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. రాంగ్ పార్కింగ్, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి అలవాట్లు ప్రాణనష్టానికి దారి తీస్తాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాహనదారులు ఎల్లప్పుడూ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.



## మరణ ధ్రువీకరణ పత్రాలు ఇంటికే అందజేత : సర్పంచ్ సతీష్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని ఓదెల గ్రామంలో ఇటీవల మరణించిన దొమ్మటి మధునమ్మ కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ సతీష్ స్వయంగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని వారి నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం బాధిత కుటుంబాలు గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ తిరగనవసరం లేకుండా, గ్రామపంచాయతీ తరఫునే ఇంటికి తీసుకువచ్చి పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ విధానం ద్వారా బాధిత కుటుంబాలకు కొంతమేర ఊరట లభిస్తుందని అన్నారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు వేగంగా, పారదర్శకంగా అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలు ప్రజల దగ్గరకే చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని సర్పంచ్ చర్యలను అభినందించారు.



## ఆనందగిరి వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గం

కుత్బుల్లాపూర్ జనవరి 20 ( ప్రజా గొంతుక )వాసవి క్లబ్ వనిత ఆనందగిరి నిజాంపేట్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సామూహిక సహస్ర కుంకుమార్చన అమ్మవారి జీవిత చరిత్ర పారాయణం స్థానిక నిజాంపేట్ తిరు సంకల్పం కమ్యూనిటీ హాల్ లో క్లబ్ జోనల్ చర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్య లక్ష్మి ( రాధ ) నిర్వహించారు.వాసవి వనిత క్లబ్ నూతన అధ్యక్షురాలు టి. విజయలక్ష్మి, జనరల్ సెక్రెటరి సంధ్యారాణి, ట్రెజరర్ ఎమ్. పద్మ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఇరుకుల ప్రదీప్ కుమార్, క్లబ్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కమిటీ అతిథులుగా పాల్గొన్నారు.



## వీధి దీపాలు వెలిగించిన గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో కళకళలాడుతున్న విధిదీపాలు. లాల్ సింగ్ తండాలో గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ వీధి దీపాలు రోడ్లపై పెట్టించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం ఎల్లప్పుడూ కూడా ప్రకాశవంతంగా వెలుగుతూ ఉండాలని,సమస్యలన్నీ కూడా ఒకదాని వెంబడి ఒకటి పరిష్కరించడమే నా ధ్యేయం అని సర్పంచ్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శారద,వార్డు సభ్యులు, తండావాసులు,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 20)సూర్యాపేట:జాతీయ రోడ్డు భద్రత మహా ఉత్సవాలు 2026 సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం మంగళవారం సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జడ్పీహెచచవతీతీచస్ గోరంట్ల పాఠశాల కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపవద్దని ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ విధిగా ధరించాలని కారు ప్రయాణికులు సీటు బెల్ట్ పెట్టుకుని ప్రయాణించాలి విజ్ఞప్తి చేశారు. వాహనాదారులు అతివేగం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రుల ను కోరారు. అదేవిధంగా మత్తు పదార్థాలు మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ ,మధు తదితరులు పాల్గొన్నారు




## హెల్మెట్ లేకుంటే ప్రాణాలకు ముప్పే...

అరైవ్ అలైవ్2026’తో రోడ్డు ప్రమాదాలపై ఉక్కుపాదం..జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్....నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:20జిల్లాలో ఏడాదిలో 360 మంది మృతి 90% ద్విచక్ర వాహనదారులే.నల్గొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ‘అరైవ్ అలైవ్ (2026)’ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.రోడ్డు భద్రత అవగాహనా సదస్సులో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొని కీలక హెచ్చరికలు చేశారునల్గొండ జిల్లా పరిధిలో 900 నుంచి 950 వరకు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, అందులో 360 మంది ప్రాణాలు కోల్పోయారు.మృతుల్లో సుమారు 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులే కాగా, హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని.హెల్మెట్ ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాదని, ప్రాణాలను కాపాడే రక్షణ కవచం అని స్పష్టం చేశారుఅతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిని నియంత్రిస్తే ప్రమాదాల సంఖ్య తగ్గుతుందిరోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత జిల్లా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుమొత్తం రోడ్డు ప్రమాదాలు (2025): 900950.ప్రధాన కారణం: హెల్మెట్ ధరించకపోవడం ప్రమాదాలకు దోహదం చేస్తున్నవిలిఅతివేగంమద్యం సేవించి డ్రైవింగ్మొబైల్ ఫోన్ వాడకంమైనర్ డ్రైవింగ్..

## బెంగళూరులో బహుభాష కవి సమ్మేళనంలో ఓదెల కవికి ఘన సన్మానం






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం డాక్టర్ మాల్యాద్రి బొగ్గవరపు ఆధ్వర్యంలో, కర్ణాటక తెలుగు రచయితల సమైక్య సహకారంతో బెంగళూరులో బహుభాష కవుల మహాసభ ఘనంగా జరిగింది. తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ తదితర భారతీయ భాషలకు చెందిన ప్రముఖ కవులు--రచయితలను ఒకే వేదికపైకి చేర్చి భాషా సామరస్యాన్ని, సాంస్కృతిక ఐక్యతను బలపరిచే విశిష్ట సాహిత్యోత్సవంగా ఈ కార్యక్రమం నిలిచింది.జనవరి 18 ఆదివారం, బెంగళూరు కళ్యాణ్?నగర్?లోని ఇండో ఏషియన్ అకాడమీలో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఓదెల మండల కేంద్రానికి చెందిన గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి తన ‘భగవంతుని స్వరూపం బాల్యం’ అనే హృద్యమైన కవితను చదివి వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. చిన్ననాటి అమాయకత్వం, ఆధ్యాత్మిక స్పర్శ, మానవ విలువల సమ్మేళనంగా ఆ కవితకు విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన, డీఆర్?డీఓలో సేవలందిస్తున్న జగదీశ్వర్ రావు చేతుల మీదుగా రవీంద్ర చారికి సంక్రాంతి సాహితి పురస్కారం--2026 ప్రదానం చేశారు. సమ్మేళనంలో సుమారు 80 మంది కవులు తమ కవితలను వినిపించి భాషా సౌరభాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో అకాడమీ ప్రొఫెసర్ డాక్టర్ ఏకాంబరం, చంద్రశేఖర్ ఆజాద్?తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రులు పాల్గొని సాహిత్యానికి కొత్త వెలుగు నింపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం21 జనవరి2026



## ఆర్టీసీ డిఎం. సునీత ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్టీసీ సిబ్బంది

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 20)సూర్యాపేట: ఇటీవల సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన వి, సునిత ని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆమె కార్యాలయంలో ఆర్టీసీ సూపర్వైజర్ల సమక్షంలో సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట డిపో మేనేజర్ సునీత మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది ముందు వరుసలో ఉన్నా రాని వివరించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ ప్రజలకు మరింత చేరువైందని తెలిపారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టిసి బస్సులు భరోసా కల్పించేలా సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తాన్నారు. అంకితభావంతో పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ బి. సైదులు, సూపర్వైజర్లు జి. రమశ్రీ , కె, ధనమ్మ, బి, రామయ్య, మాచర్ల భాస్కర్, ఆర్టీసీ సిబ్బంది ప్రతినిధులు సుంకరి శ్రీనివాస్, సుధాకర్ గౌడ్, ఎండి అబ్దుల్ ఘని,పాదూరి రమేష్,విజయ ఆనంద్, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామ లింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు..

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:20 నల్గొండ జిల్లా చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు మొత్తము 52 రోజులకు గాను 32,84 457 ముప్పై రెండు లక్షల యనబై నాలుగు వేల ఐదువందల యాభై ఏడు రూపాయలు గా ఉన్నది



## ఆకునూర్ పాలకవర్గానికి అంగన్వాడీల ఘనసన్మానం

ప్రజ గొంతుక చేర్యాల : మండలంలోని ఆకునూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొమ్ము రవి, పాలకవర్గ సభ్యులు, పాఠశాల ప్రదనోపాధ్యాయులు మెడిచెల్మి అయోధ్య, హోమియో పతి డాక్టర్ అనిల్, దాత నాగమల్ల సాయికుమార్ పలువురికి ఆకునూరు గ్రామం అంగన్వాడి సెంటర్ టీచర్లు శాలువలతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని, గ్రామంలో ఉన్న ప్రతి చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి చక్కటి చదువుతో పాటు ప్రభుత్వం చిన్నారుల ఎదుగుదలకు పౌష్టికాహారం అందిస్తుందని తెలిపారు. అంగన్వాడి టీచర్లు తాటికొండ ఉమారణి, మీణుగు మల్లమ్మ, తుంగ స్వప్న, అనుముల విజయ, ఉల్లెంగల ప్రణీత, కత్తి కళమ్మ కలిసి సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్, ఏఏపీసీ చైర్పర్సన్ తోర్ల రాజేశ్వరి, ఉప సర్పంచ్ కదారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తీక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి. హైమద్, భూమని భాస్కర్, స్వర్గం రాజేష్, ఉపాధ్యాయులు నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, దాసరి సమ్మయ్య, ఉప్పల ప్రేమ్ కుమార్, సరోజిని దేవి, గ్రామస్తులు అందె అశోక్, సూర సంపత్, ఉడుత పర్శరాములు, ఆశా కార్యకర్తలు కోయినేని రాంబాయ్, కల్వల సుజాత, కోడూరి యాదమ్మ,అటెండర్లు స్వర్గం నర్సింహులు, బంగారు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా గొంతుక దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(జనవరి20) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా గొంతుక దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఎంపీడీవో ఫణి చంద్ర ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే వార్తలు, సమకాలీన అంశాలతో పత్రిక ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో ప్రజా గొంతుక దిన పత్రిక కీలక పాత్ర పోషించడం అభినందనీయమని పత్రిక యాజమాన్యానికి విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీవో అనిత,పత్తిపాక పంచాయతీ కార్యదర్శి రాజారాం, టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్,ప్రజా గొంతుక రిపోర్టర్ తుడుం రాజు, జర్నలిస్టులు క్రాంతి కుమార్, సతీష్, శ్రీధర్, కార్తీక్, బిఆరచవతీతీచస్ నాయకులు పాపయ్య, సుమన్, కిరణ్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ మంజులదిలీప్ రెడ్డి

చౌటుప్పల్(ప్రజా గొంతుక): చౌటుప్పల్ మండలంఅల్లాపురం గ్రామంలో గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలు సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ భూతం లింగస్వామి, యంజాల లింగస్వామి, సామ సుమిత్ర, గ్రామ కార్యదర్శి రజిత మరియు విఓ యంజాల రీనా మరియు గ్రామ మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఆటో, లారీ డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.



ప్రజా గొంతుక :సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలతో సదాశివపేటలోని ఓ ఫంక్షన్ హాల్లో రోడ్ సేఫ్టీ పైన ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ వెంకటేశం మాట్లాడుతూ రహదారి భద్రతానియమాలు, ప్రమాదాలనునివారించడానికి తీసుకోవలసిన జాగ్రతలు గురించి ఆటో, లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల లైసెన్సు, పొల్యూషన్, ఇన్సూరెన్స్, లేకుండా డ్రైవింగ్ చేయకూడదు. రాంగ్ రూట్ లో వెళ్లకూడదన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదు. వాహనాలను జాగ్రత్తగా నడపాలి, ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థలానికి చేర్చాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపకూడదు. లైన్ క్రాసింగ్,లెఫ్ట్ సైడ్ నుండి ఓవర్ టేక్ చేయకూడదు.ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని బచ్చన్నపేట తహసిల్దార్ హుస్సేన్ కు గోపాల్ నగర్ సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములు, ఉప సర్పంచ్ చింతల కర్ణాకర్ వినతి పత్రం అందజేశారు. నూతనంగా బచ్చన్నపేట మండల ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన హుస్సేన్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువలతో సన్మానించారు. అనంతరం వారితో మాట్లాడుతూ గోపాల్ నగర్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనం లేక ఇబ్బంది పడుతున్నామని శాశ్వత గ్రామపంచాయతీ భవనము, ప్రైమరీ హెల్త్ సెంటర్, మహిళా భవన నిర్మాణం ఏర్పాటుకు గోపాల్ నగర్ గ్రామం పరిధిలో ప్రభుత్వ స్థలం కేటాయించాలని పక్క భవన నిర్మాణం చేపట్టి నిధులు కేటాయించాలని, గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ సంక్షేమాలు పేదప్రజలకు వరం



ప్రజా గొంతుక సంగారెడ్డి ప్రతినిధి : ప్రభుత్వ సంక్షేమ పేద ప్రజలకు వరం అని గ్రామ సర్పంచ్ శ్రీమతి ఆర్ స్రవంతి విజయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు నంది కంది గ్రామానికి చెందిన12 ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పంపిణీ కార్యక్రమాన్ని పి ఎస్ ఆర్ గార్డెన్ లో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదగా అందుకోవడం సంతోషకరమ న్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతానని. కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి .ఉప సర్పంచ్ ఆకుల శివరాం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింటూ గౌడ్.వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీమార్కండేయ జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి ఆహ్వాన పత్రిక....



ప్రజా గొంతుక :సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట పట్టణంలో బుధవారం నిర్వహించే శ్రీమార్కండేయ జయంతి ఉత్సవాల లో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ వెంకన్న మంగళవారం నాడు ఆమె నివాస గృహంలో హాలో మర్యాదపూర్వకంగా కలిసి టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్కండేయ జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని అన్నారు. ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలతో పాటు సామూహిక మహిళలచేపట్టణంలోని పద్మశాలి మహిళలందరూ కలశముల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు వితరణ అన్న ప్రసాద వితరణ ఇట్టి ధార్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి .సంగారెడ్డి నియోజక ఇంఛార్జి చేర్యాల ఆంజనేయులు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ. మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు. మాజీ కౌన్సిలర్ లు పిల్లోడి విశ్వనాథం. నాగరాజు గౌడ్ రాయిపాడ్ రమేష్. ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్.తుకారాం బిట్ల ప్రేమ్ కుమార్. నాగేష్. మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.